www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
25.09.2024
సంపుటి:2 సంచిక:330

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## భారత్, చైనా.. రెండూ ముఖ్యమే

- ఇరు దేశాలతో సన్నిహిత సంబంధాలుంటాయి
- శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార దిసానయకే

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

ఇటీవల శ్రీలంక నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనుర కుమార దిసానయకే భారత్, చైనాలతో విదేశాంగ విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశానికి భారత్, చైనా రెండూ ముఖ్యమేనని, ఇరు దేశాలతో సన్నిహిత సంబంధాలు ఉంటాయని వెల్లడించారు. భారత్, చైనాల మధ్య నలిగిపోయే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. ''మా నాయకత్వంలో దేశం భౌగోళిక, రాజకీయ ప్రత్యర్థుల జోలికి వెళ్లకుండా చూస్తాం. నేషనల్ పీపుల్స్ పవర్ ప్రభుత్వం ఏ దేశంతోను జతకట్టదని, పొరుగు దేశాలైన భారత్, చైనా రెండు దేశాలతో సమతుల్య సంబంధాలను పెంపొందించుకోవాలని భావిస్తోంది. మేం భౌగోళిక, రాజకీయ పోరాటంలో ఎవరితో పోటీదారులం కాదు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోం. ముఖ్యంగా భారత్, చైనాల మధ్య నలిగిపోవాలనే ఉద్దేశం మాకు లేదు. రెండు దేశాలు విలువైన స్నేహితులుగా

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## ఉద్యోగాల కల్పనలో మోడీ విఫలం

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- యువత విదేశాలకు తరలిపోతున్నారని ఆవేదన





> హైదరాబాద్ లో ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అర్హులైన పేదలకు భరోసా కల్పించేందుకు తప్పకుండా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని, లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవశ్యాన్ని గుర్తు చేశారు.

## మూసీ నిర్వాసితులకు "నీడ"

- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని జీవో జారీ
- ఇతర ప్రత్యామ్నాయం చూపాలని రేవంత్ రెడ్డి ఆదేశాలు
- ఓఆర్ఆర్ లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణ బాధ్యత మీదే..
- చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని సూచన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఇకపై చెర్వులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా సిటీలో ఉన్న అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు అన్నింటినీ గుర్తించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. హైదరాబాద్ సిటీలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలుండాలని అప్రమత్తం చేశారు. జూబ్లీ హిల్స్ లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని చెప్పారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే

..మిగతా 2 లో



## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాక్

- సీఎంపై విచారణ చేసేందుకు హైకోర్టు అనుమతి
- గవర్నర్ పిటిషన్ ను సమర్థించిన న్యాయస్థానం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సీఎం కుటుంబానికి మంగళూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీఎంయుడిఏ స్థలం కేటాయింపు వ్యవహారంపై గవర్నర్ విచారణకు ఆదేశించడాన్ని హైకోర్టు సమర్థించింది. స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అధికారం

..మిగతా 2 లో

## నగర ప్రజలను రేవంత్ రెడ్డి పగబట్టారు

- పేదలను టార్గెట్ చేసి బుల్డోజర్లు పంపుతున్నారు
- అయ్యప్ప సొసైటీలో తిరుపతి రెడ్డి టాక్స్ నడుస్తోంది
- తిరుపతి రెడ్డికి ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయమా.
- హైడ్రాతో గూడు కోల్పోయిన పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలి:మాజీ మంత్రి కేటిఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా రాలేదన్న ఆలోచనతో హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబట్టారని, అందుకే పేదలు, మధ్యతరగతి వారిని టార్గెట్ చేసి బుల్డోజర్లు పంపుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతల సమావేశంలో కేటీఆర్తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, మాధవరం

..మిగతా 2 లో



## 4 రోజులు భారీ వర్షాలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి వైపునకు వంగి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40.50 కిలోమీటర్ల వేగంతో

..మిగతా 2 లో



## ఇజ్రాయిల్పై హిజ్బుల్లా భయంకర దాడి

- 274 మంది మృతి
- హిజ్బుల్లా కమాండర్ హతం
- ఇజ్రాయిల్లో ఎమర్జెన్సీ విధింపు
- సెప్టెంబర్ 30 వరకు అమలు

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

ఇజ్రాయిల్పై హిజ్బుల్లా భయంకర దాడి చేపట్టింది. ఈ ఘటనలో 274 మంది ప్రాణాలు కోల్పోయారు. గత నాలుగు రోజులుగా హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులను ఉద్ధృతం చేసింది. ఇజ్రాయిల్ దాడి చేసిన కొద్దిసేపటికే హిజ్బుల్లా రాకెట్లను ప్రయోగించింది. ఈ క్రమంలో మంగళవారం లెబనాన్ రాజధాని బీరుట్పై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో హిజ్బుల్లా కమాండర్ ఇబ్రహీం క్వబైసీ హతమయ్యాడు. ఈ దాడిలో కమాండర్తోపాటు మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ రక్షణ వర్గాలు వెల్లడించాయి. హిజ్బుల్లా క్షిపణి వ్యవస్థకు ఇబ్రహీం కమాండర్గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ దాడిలో ఇజ్రాయిల్ ఆకాశంలో

..మిగతా 2 లో

## రూల్స్ ప్రకారమే సృజన్ రెడ్డికి టెండర్లు

- కేటీఆర్ చేసిన ఆరోపణలు తప్పు
- ఈ టెండర్లతో రేవంత్ కు ఏ సంబంధం లేదు
- బీఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డి కామెంట్లు
- సొంతపార్టీపైనే విమర్శలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అమృత్ టెండర్లపై ఓ వైపు బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ అంశంపై నిత్యం ఆరోపణలు గుప్పిస్తున్నారు. కాగా తాజాగా ఈ వివాదంపై బీఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డి స్పందించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అసలు ఈ టెండర్లలో ఎటువంటి అవినీతి జరగలేదని .. అంతా రూల్స్ ప్రకారమే జరిగిందని చెప్పుకొచ్చారు. అసలు ముఖ్యమంత్రికి ఈ టెండర్లతో ఎటువంటి సంబంధం లేదన్నారు. కేటీఆర్ తప్పుడు సమాచారంతో ఆరోపణలు చేశారనన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి సుజన్ రెడ్డి సొంత బావమరిది కాదని, ఆయనకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. రాజకీయ పలుకుబడులతో టెండర్లు దక్కించుకోలేదని స్పష్టం చేశారు. అలాగే ఆన్ లైన్ టెండర్ల ద్వారా రూల్స్ ప్రకారమే సుజన్ రెడ్డి టెంటర్లు దక్కించుకున్నారని చెప్పారు. కాగా బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆరోపణలకు సొంతపార్టీ నుంచే కౌంటర్లు రావడం గమనార్హం. అయితే కేటీఆర్ ఆరోపణలు చేసిన సృజన్ రెడ్డికి బీఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డి మామ కావడం గమనార్హం. అందుకే ఆయన తన అల్లుడిని వెనకేసుకు వస్తున్నారని బీఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇప్పుడు ఈ వివాదం మరో మలుపు తీసుకున్నది.

## రెండు మంత్రులిస్తే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ

- ఆ పార్టీ ఎమ్మెల్యేలంత టచ్లో ఉన్నారు
- కేసీఆర్ పై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో నమ్మకం లేదు
- గోమారంలో ఘటనను అనవసరంగా రాద్ధాంతం
- కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్లో ఉన్నారనీ రెండు మంత్రి పదవులు ఇస్తే ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలందరూ కాంగ్రెస్లోకి వస్తానన్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేతపై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో నమ్మకం లేదన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పరిధిలోని గోమారంలో జరిగిన చిన్న ఘటనను హరీశ్ రావు ఇంత రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. అనవసరంగా తమను రెచ్చగొట్టి మిమ్మల్ని మీరే బొంద పెట్టుకోకండనీ హెచ్చరించారు. కాంగ్రెస్

..మిగతా 2 లో



# మూసీ నిర్వాసితులకు "నీడ"

**మొదటిపేజీ తరువాయి**

అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్టతో పాటు మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్ కు సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సీఎం చెప్పారు.

# కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాక్

**మొదటిపేజీ తరువాయి**

గవర్నర్‌కు ఉందని తెలిపింది. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టేసింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విచారణ చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ పేరిట మైసూరు ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరువిజయనగరంలో ఖరీదైన స్థలాలు కేటాయించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మౌఖిక ఆదేశాలతోనే ముడా అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని ప్రతిపక్ష భాజపా, జేడీఎస్ ఆరోపించాయి. ఇవే ఆరోపణలతో ముగ్గురు సామాజిక కార్యకర్తలు ఎస్పీ ప్రదీప్‌కుమార్, టీజే అబ్రహం, స్నేహమయి



కృష్ణ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో ఎందుకు విచారణకు ఆదేశించకూడదో తెలపాలని తొలుత సీఎంకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన గవర్నర్, తర్వాత సిద్ధరామయ్యపై విచారణకు అనుమతి మంజూరుచేశారు.

గవర్నర్ ఆదేశాలపై సిద్ధరామయ్య హైకోర్టులో పిటిషన్ వేయగా, విచారణ జరిపే వరకు ఆయనపై ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును హైకోర్టు ఆదేశించింది. విచారణ పూర్తిచేసిన కర్ణాటక హైకోర్టు గవర్నర్ చర్యను సమర్థించింది. సీఎంపై విచారణకు అనుమతించింది.

అయితే ఈ తీర్పు సిద్ధరామయ్య భవిష్యత్తుకు ఎంతో కీలకమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆయన ఇప్పుడు విచారణను ఎదుర్కోవాల్సి వస్తే తప్పకుండా రాజీనామా చేయాలన్న డిమాండ్ విపక్షాల నుంచే కాకుండా స్వపక్షం నుంచీ వ్యక్తమవుతోందని అంటున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తోన్న ఎంతోమంది ఈ తీర్పు నేపథ్యంలో రానున్న రోజుల్లో స్పందించే అవకాశాలు కూడా కన్పిస్తున్నాయని చెప్తున్నారు. మరోవైపు, ఆయన వెంటనే రాజీనామా చేయాలంటూ భాజపా డిమాండ్ చేసింది.

# భారత్, చైనా.. రెండూ ముఖ్యమే

**మొదటిపేజీ తరువాయి**

మా ప్రభుత్వ సన్నిహిత భాగస్వాములు కావాలని ఆశిస్తున్నాం. యూరోపియన్ యూనియన్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాతో కూడా సంబంధాలను కొనసాగించుతాం" అని దిసానాయకే అన్నారు. పొరుగు దేశాల ఆధిపత్య పోరులో శ్రీలంక నలిగిపోవద్దని ఇరుదేశాలతో పరస్పర ప్రయోజనకరమైన దౌత్య భాగస్వామ్యం నిర్మించడంపై దృష్టి సారిస్తోందని వెల్లడించారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో శ్రీలంక తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ విదేశాంగ విధాన విధానమే కీలకమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీలంక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దిసానయకేకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే.



# నగర ప్రజలను రేవంత్ రెడ్డి పగబట్టారు



**మొదటిపేజీ తరువాయి**

కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయమా అని ప్రశ్నించిన కేటీఆర్, సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్కు అనుమతి ఇచ్చింది కాంగ్రెస్ హయాంలో కాదా అని అడిగారు. ఎన్ కన్వెన్షన్కు తమ హయాంలో నోటీసులిస్తే నాగార్జున హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అయ్యప్ప సొసైటీలో తిరుపతి రెడ్డి టాక్స్ నడుస్తోందని, అది సెటిల్మెంట్ల అడ్డా అని అరికెపూడి గాంధీ తనకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి చిట్టినాయుడు అయితే ఆయనకు ఏడుగురు సోదరులు అన్న కేటీఆర్, పొంగులేటి, పట్నం మహేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతల ఫాంహౌస్లు ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. హైడ్రాతో గూడు కోల్పోయిన పేదలకు 40వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రాకు చట్టం లేదని, చుట్టరికం మాత్రమే ఉందని కేటీఆర్ అన్నారు. అక్రమాలన్నీ తవ్వితే బయటకు వచ్చేది కాంగ్రెస్ నేతల కుంభకోణాలు, లంబకోణాలే అని పేర్కొన్నారు. పేదల ఇండ్లు కూలుస్తున్నారు కానీ వారికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కేటీఆర్ అడిగారు.

రైతు భరోసా కాదు ముఖ్యమంత్రి కుర్చీకే భరోసా లేదన్న ఆయన, నల్గొండ బాంబా, ఖమ్మం బాంబా అన్న భయంతో తొమ్మిది నెలలుగా రేవంత్ రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివితో మాట్లాడుతున్నారని, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్లోనే ఉంటే కాంగ్రెస్ కండువా కప్పిన సన్నాసి ఎవరని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యులు ఎవరని ప్రశ్నించారు. శేరిలింగంపల్లిలో ఉపఎన్నిక రావడం ఖాయమని, పార్టీని మోసం చేసిన వారికి మనమంతా బుద్ధి చెప్పాల్సిందేనని అన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ వాళ్లేనని సీఎం ధైర్యంగా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ను వీడిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందన్న కేటీఆర్, డైవర్షన్ పాలిటిక్స్తో ఎక్కువ కాలం రాజకీయాలు నడవవని అన్నారు. కేసీఆర్ విలువ ఏమిటో ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తోందని, ఎక్కడ పోయి ఎవరిని కదిలించినా అయ్యో తప్పు చేసి కేసీఆర్ను ఓడగొట్టుకున్నామన్న వేదన వినిపిస్తోందని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కేసీఆర్ హయాంలో రోజూ ఎక్కడో ఒక శంకుస్థాపన, ప్రారంభోత్సవం ఉండేదని, ఇప్పుడు 9 నెలలు దాటినా ఎక్కడా అభివృద్ధి ఊసేలేదని అన్నారు.

మరోవైపు కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్, దొంగలు పడ్డ ఆరు నెలలకి కుక్కలు మొరిగినట్లు ఉందని మండిపడ్డారు. అమృత్ టెండర్ల వ్యవహారంలో కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అన్న విషయం మర్చిపోయినట్లు ఉన్నారన్న ఆయన, కేంద్ర పథకమైన అమృత్లో అవినీతి జరిగిందని మొదటగా బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.

అయినా పాలు తాగుతున్న దొంగ పిల్లిలా కన్వీనియంట్‌గా కళ్లు మూసుకున్నారని కేటీఆర్ ఆక్షేపించారు. వ్యవహారం మొత్తాన్ని ఆధారాలతో బయట పెట్టాక ఈ చిల్లర మాటలు దేనికని ప్రశ్నించారు. స్వతంత్ర సంస్థ అయిన కేంద్ర విజిలెన్స్ కమిషన్కు బండి సంజయ్ సిఫార్సు ఎందుకని అన్నారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ అందరూ గమనిస్తూనే ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఉద్యోగాల కల్పనలో మోడీ విఫలం

- **కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు**
- **యువత విదేశాలకు తరలిపోతున్నారని ఆవేదన**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

దేశంలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో మోడీ సర్కార్ విఫలమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. హర్యానా ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోడీ, బీజేపీపై రాహుల్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హర్యానాలో యువతకు బీజేపీ సర్కార్ ఉద్యోగాలు కల్పించకపోవడం వల్ల విదేశాలకు తరలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో భారత యువత తిండి లేక సరైన పని లేక చిత్రహింసలకు గురవుతున్నారన్నారు. ఇటీవల రాహుల్ అమెరికా పర్యటనలో ఎంతో మంది యువత తమ సమస్యలు చెప్పుకొని బాధపడ్డారని వెల్లడించారు. హర్యానా నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొంటూ వారు మాట్లాడిన వీడియోను రాహుల్ సోషల్ మీడియాలో షేర్



చేశారు. వీడియోలో కొందరు యువత మాట్లాడుతూ.. తమ సొంత రాష్ట్రంలో నిరుద్యోగం వల్లే తాము ఉపాధి కోసం అమెరికా వెళ్లామని,అక్కడ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఇజ్రాయిల్‌పై హిజ్బుల్లా భయంకర దాడి

**మొదటిపేజీ తరువాయి**

ఏకకాలంలో వందలాది రాకెట్లను చూసినప్పుడు, అత్యవసర హవాయి దాడి సైరన్లు మోగడం ప్రారంభించాయి. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు సురక్షిత ప్రాంతాల వైపు పరుగులు తీశారు. హిజ్బుల్లా రాకెట్ దాడులను చాలా వరకు తమ ఐరన్ డోమ్‌తో భగ్నం చేస్తున్నామని ఇజ్రాయిల్ సైన్యం వెల్లడించింది. హిజ్బుల్లా శక్తివంతమైన ఎదురుదాడి దృష్ట్యా, ఇజ్రాయెల్ దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఈ ఎమర్జెన్సీని సెప్టెంబర్ 30 వరకు అమలు చేయనున్నారు. ఇజ్రాయిల్ సైన్యం హిజ్బుల్లా ఎదురుదాడికి సంబంధించిన వీడియో విడుదల చేసింది. అందులో ఐరన్ డోమ్ నుండి హిజ్బుల్లా రాకెట్లను ధ్వంసం చేయడం కనిపిస్తుంది. ఇజ్రాయిల్ కూడా హిజ్బుల్లా దాడులను విఫలం చేసినందుకు గాడ్, ఐరన్ డోమ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. హిజ్బుల్లా తన నేల నుంచి ప్రయోగించిన ప్రతి రాకెట్ దాడికి లెబనీస్ ప్రభుత్వాన్ని మేము బాధ్యులం చేస్తామని ప్రకటించింది. సోమవారం సాయంత్రం, ఇజ్రాయిల్ యుద్ధ విమానాలతో లెబనాన్‌పై పెద్ద వైమానిక దాడి చేసిందని, ఇందులో కనీసం 274 మంది మరణించగా, 700 మందికి పైగా గాయపడ్డారని వెల్లడించింది. కేవలం క్షిపణి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు ఇజ్రాయిల్ రక్షణశాఖ వెల్లడించింది. భవిష్యత్తులోనూ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది.



# 4 రోజులు భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి**

ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భువనగిరి జిల్లాల్లోనూ ఈదురుగాలులతో వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు భారీగా ఈదురుగాలులతో వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.



# రెండు మంత్రులిస్తే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ

**మొదటిపేజీ తరువాయి**

ఒక్కసారి గేట్లు తెరిస్తేనే మీరు తట్టుకోలేకపోయారని ఇక పూర్తిగా తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. కేటీఆర్,హరీశ్ రావు కావాలనే కాంగ్రెస్పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇక నుంచి వాళ్లే తమ టార్గెట్ అని అన్నారు. తమ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వాళ్లవి క్రిమినల్ మైండ్లు అని, విద్యుత్ అధికారులు కొందరు వాళ్లకి సహకరిస్తూ రైతులకు కరెంటు కోతలు విధిస్తున్నారని అన్నారు. అలాంటి చర్యలకు పాల్పడ్డ అధికారులు సస్పెండ్ కాక తప్పదని హెచ్చరించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం గోమారంలోని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నివాసంపై దాడి ఘటన విషయం తెలిసిందే. వినాయక విగ్రహ నిమజ్జనంలో భాగంగా సునీతా ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణా సంచా పేల్చడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ సమయంలో ఇంట్లో సునీతా లక్ష్మారెడ్డితో పాటు కుటుంబసభ్యులు లేరు. వెంటనే పోలీసులు రంగలోకి దిగి, ఇరువర్గాల కార్యకర్తలకు నచ్చచెప్పి పంపించారు. కాంగ్రెస్ శ్రేణులు ఇంట్లోకి వచ్చి తమపై దాడి చేశారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శివంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# పాడి రైతుల అభివృద్ధికి కృషి

- **రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం రూ 50 కోట్లు విడుదల**
- **ప్రభుత్వ సంస్థలకు పాలు , ఆలయాలకు నెయ్యి సరఫరా..**
- **రూ 50 కోట్లు ఇచ్చిన సీఎం కి ధన్యవాదాలు**
- **విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి**

**సికింద్రాబాద్ ,విశాలభారతి:**

మా నాణ్యత, మాకున్న పాడి రైతులే మాకు బ్రాండ్ అని రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ( విజయ డైరీ ) చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన లాలపెట్ లోని విజయ డైరీలో విలేకరులతో నిర్వహించిన చిట్ చాట్ లో అన్నారు.తన కుటుంబం నైపథ్యం డైరీకి సంబంధం ఉందని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకొని డైరీ ని అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తోన్నట్లు చెప్పారు.ర్యావిర్యాల లో నిర్మాణం చేసిన మేఘ డైరీ ప్రస్తుతానికి ట్రైల్స్ నడుస్తోందని అని త్వరలోనే పూర్తిస్థాయిలో దానిని అందుబాటులో తీసుకు వస్తామన్నారు. డైరీలో ఖర్చులు తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టామని ,అదే సమయంలో నాణ్యత విషయం లో రాజీపడమన్నారు. ప్రస్తుతం 50 ఏళ్ల నాటి టెక్నాలజీని జోడించి నిర్మాణం చేసిన లాలపెట్ విజయ డైరీని కొంత మేరకు నూతన టెక్నాలజీని జోడించి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మార్కెటింగ్ లో ఇంకా ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దానికి అనుగుణంగా కొన్ని ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే జీఓ నెంబర్ 45 ను విడుదల చేసినట్లు దాని ద్వారా పలు ప్రభుత్వ సంస్థలకు పాలు సరఫరా చేస్తు ,ఇక తెలంగాణ రాష్ట్రం లో పలు ప్రముఖ దేవాలయాలకు నెయ్యిని సరఫరా చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి అన్నారు.



ప్రభుత్వ సంస్థలు కూడా ప్రభుత్వ సంస్థ అయిన విజయ పాలు కొనుగోలు చేసి డైరీ ని , పాల రైతులను ప్రోత్సహించాలని అమిత్ రెడ్డి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ 50 కోట్ల తో జులై ,ఆగస్టు నెలల పాల బిల్స్ ఇచ్చామని మిగత బిల్స్ కూడా త్వరలోనే ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పలు ప్రవేట్ డైరీల నిర్వహణ ,వాటి గురించి పలు అంశాలపై ప్రస్తావించారు. పోటీ ప్రపంచంలో ప్రవేట్ డైరీ ల పోటీ ని తట్టుకుంటు ప్రభుత్వ సహకారాన్ని తీసుకుంటు ముందుకు పోతామన్నారు. పాల కొరతను అధిగమించి ఉత్పత్తిని పెంచేందుకు 2022 ఫిబ్రవరిలో, 2023 నవంబర్ లో మూడు మార్లు పాల సేకరణ ధరను పెంచినట్లు చెప్పారు.దేశంలో అత్యధిక ధరను చెల్లిస్తు డైరీ విజయ డైరీ అన్నారు.

# హర్షసాయిపై పోలీసులు కేసు నమోదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రముఖ తెలుగు యూట్యూబర్ హర్షసాయిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ బిగ్‌బాస్ ద్వారా ఫేమ్ అయిన ఓ యువతి నార్సింగి పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. అడ్వకేట్ తో సదరు యువతి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని హర్షసాయిపై ఫిర్యాదు చేసింది. అతనితో పాటు తండ్రి రాధాకృష్ణపై సైతం ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు యువతి స్టేట్ మెంట్ ని రికార్డు చేసి.. కేసు నమోదు చేసినట్లు సమాచారం. అయితే, సదరు యువతి తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి రూ.2కోట్ల వరకు మోసం చేసినట్లు సమాచారం. హర్షసాయి గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. యూట్యూబ్‌లో అందరికీ సహాయం అందిస్తూ.. వీడియోలను పోస్ట్ చేస్తుంటాడు. అయితే, స్వీయ దర్శకత్వంలో హీరోగా 'మెగా' పేరుతో చిత్రాన్ని సైతం తెరకెక్కిస్తు



న్నాడు. ఈ మూవీలో మిత్రశర్మ హీరోయిన్‌గా నటించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తున్నది




# చదువుతో పాటు సేవా దృక్పథం ఉండాలి

- **పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి**
- **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం**

పటాన్ చెరు,విశాలభారతి:

విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవతా విలువలను పెంచి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్ఎస్ఎస్ చురుకైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యానుభ్యసిస్తున్న యువత సమాజ సేవ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఇతరుల పట్ల ప్రేమ, సేవా భావంతో మెలగాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల పట్ల, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి విషయాలలో యువత ముందుండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతలో సేవా తత్పరతను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని చెప్పారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు, విజన్, మిషన్లను ఆయన విద్యార్థులకు అవగతం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఆకుల వెంకటేశం మాట్లాడుతూ వాలంటీరిజం అంటే నిష్పక్షపాతంగా సేవ చేయగల తత్వమని, అందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక గ్రంథాలయం వద్ద స్వచ్ఛతా హి సేవ ర్యాలీ నిర్వహించి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కరుణ కుమారి, డాక్టర్ సుజాత, షరీఫ్ మియా, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ పూనమ్, శివ దీప్తి, వెంకటేశ్వర్లు, ఖాసిం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సాధికార ప్రభుత్వ స్థాపనకు కృషి చేస్తా



**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి నూతనంగా నియమితులైన కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి మంగళవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎపుడు రైతుల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. కమిటీ సభ్యులతో చర్చించి రైతు దళారీ వ్యవస్థలో తగు మార్పులు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి ఇచ్చిన ఈ సదవకాశానికి నేను ఎల్లవేళలా రుణపడి ఉంటానని, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు.




# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**తుర్కయంజాల్, విశాలభారతి:** పేద రైతును ధనికుడిగా మార్చి, రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన రైతు సేవా సహకార సంఘం 51వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 325మంది రైతులకు 50శాతం సబ్సిడీపై టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు పథకాల అమలుకు శ్రీకారం చుట్టామని అన్నారు. అందులో రైతు శ్రేయస్సే ధ్యేయంగా రుణమాఫీ చేశామన్నారు. ప్రతి రైతుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్‌ది అని కొనియాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. అలాగే రైతు సేవా సహకార సంఘాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ఎఫ్ఎస్‌సీఎస్ అనేక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. అందులో భాగంగానే రైతులకు టార్పాలిన్లు, స్ప్రేర్ పంప్స్ అందజేస్తున్నట్లు వెల్లడించారు. కోహెడలో ఉన్న సంఘం గోడౌన్లను రైతుల కోసం వినియోగిస్తామన్నారు. ఇప్పటికే ఉన్న రెండు గోడౌన్లతో పాటు మరో గోడౌన్‌ను నిర్మించి రైతులకు ధాన్యం, కూరగాయలు, పండ్లు సహా ఇతర సామాగ్రి నిల్వ ఉంచుకునేందుకు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, కుతాడి నర్సింగరావు, కొండ్రు స్వప్నశ్రీనివాస్, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మనర్సింహ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు కొశికె ఐలయ్య, కాకుమాను సునీల్, నక్క శివలింగం గౌడ్, గుండా భాగ్యమ్మధనరాజ్, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, వస్పరి బాబయ్య, డా. రాగ్యానాయక్, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

- **సర్వే నెంబర్ 52లో సర్కార్ భూమిని చెరబడుతున్న అక్రమార్కులు**
- **బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూమి విక్రయం**
- **ప్రభుత్వ భూమిని కాపాడాలంటున్న స్థానికులు**



**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి తుర్కయంజాల్‌లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైపోతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణకు సర్కార్ ఎన్ని చర్యలు తీసుకున్నా అక్రమార్కులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తుర్కయంజాల్‌లోని ప్రభుత్వ సర్వే నెంబర్ 52లో మొత్తం 58 ఎకరాల పైచిలుకు భూమి ఉండేది. ఇందులో కొంత స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించారు. కొంత స్థలాన్ని మున్సిపాలిటీకి కేటాయించారు. ఇంకా 50ఎకరాలకు పైగా భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సి ఉంది. కాగా కొంతమంది అక్రమార్కులు బైనెంబర్లు వేసి ప్రభుత్వ భూమిని ఇతరులకు విక్రయించారు. కొందరు కబ్జాపైకి వెళ్లి సాగు చేసుకుంటున్నారు. కాగా సుమారు 30ఎకరాలకు పైగా భూమి ఇంకా ఖాళీగా ఉంది. దీనిపై కొందరు కబ్జాదారుల కన్ను పడింది. ఇదే అదునుగా ఆ భూమిని చదును చేయిస్తున్నారు. 30ఎకరాలకు పైగా భూమిలో వెంచర్‌ను ఏర్పాటు చేసేలా సన్నాహాలు చేస్తున్నారు. ఈ భూమికి సర్వేనెంబర్ 52కు బై నెంబర్లు వేసి తుర్కయంజాల్‌కు చెందిన ఓ స్థానికుడు విక్రయించినట్లు తెలుస్తోంది. ఇంత తతంగం జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# రవి చారిని పరామర్శించిన నీలం మధు

**పటాన్ చెరు, విశాలభారతి:** తెల్లాపూర్ మున్సిపాలిటీ న్యూ ఎంఐజీ కాలనీకి చెందిన రవి చారిని కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ పరామర్శించారు. బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చికిత్స పొంది హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకుని నీలం మధు మంగళవారం రవి చారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రవి చారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆ భగవంతుడు ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్, పాండు, బిక్షపతి, మధు పంతులు, అశ్విన్, అక్రమ్, అనిల్ పాల్గొన్నారు.



# వైద్య పరీక్షలు చేయించుకున్న వినయ్ రెడ్డి

**ఆర్మూర్, విశాల భారతి** మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ లావణ్య, కమిషనర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.






# రేషన్ డీలర్ల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా..

- **అండగా ఉంటా..రేషన్ డీలర్ల హామీల అమలుకు కృషి చేస్తా**
- **పటాన్ చెరు ఎమ్మెల్యే, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్ చెరువలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం**

**పటాన్ చెరు, విశాలభారతి** పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాది మంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాఘనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా.. ఐదు వేల రూపాయల గౌరవ వేతనం, క్వింటాలకు 300 రూపాయల కమిషన్ అందించాలని కోరుతూ త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీలర్ల సంఘం అధ్యక్షులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు. హామీల అమలు అనంతరం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రెండు లక్షల మందితో విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేస్తానని అన్నారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, ప్రతి రేషన్ డీలర్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, కరోనా సమయంలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు తిరిగి రేషన్ దుకాణాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వంభర్, వివిధ జిల్లాల నుండి సుమారు పది వేల మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు



# తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రత్యేక సమావేశం

- **పాల్గొన్న భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

**పటాన్ చెరు, విశాలభారతి:** తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల ప్రత్యేక సమావేశంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు, జూబిలీ హిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కేటీఆర్ సమావేశం ఏర్పాటు చేసినట్టు కార్పొరేటర్ సింధు తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని, త్వరలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రానున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పినట్టు ఆమె అన్నారు.

# అనారోగ్యమైనా..ఆకలైనా అండగా నిలుస్తా

- **ఎమ్మెల్యే శ్రీ గణేష్**



**విశాలభారతి, కంటోన్మెంట్ :** నేను సేవకున్ని ,నాయకున్ని కాదు అని చెప్పిన మాటలను నిజం చేస్తున్నాడు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్. ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారు. ఆకలితో అలమటిస్తున్నా, అనారోగ్యంతో బాధపడుతున్నా సరే ఇట్టే స్పందించి వారికి అండగా నిలిచారు. కాగా నియోజికవర్గం వెస్ట్ మారెడ్పల్లి కి చెందిన శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత కొన్ని రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కావల్సిన ఆర్థిక వనరులు లేకపోవడంతో తీవ్రంగా బాధను అనుభవిస్తున్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువెల్లగా ఆయన వెంటనే స్పందించారు. రోగి బంధువులకు అండగా నిలిచారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెల్లారు. ఆయన ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స నిమిత్తం కావల్సిన ఆర్థిక సాయాన్ని అందించారు. సుమారు రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలను(2,25,000) CMRFLOC మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాన్ని శ్రీశైలం కుటుంబ సభ్యులకు అందజేశారు. దీనితో నిమ్స్ లో వైద్యం చేసేందుకు అవకాశం కలిగింది. సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే శ్రీగణేష్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు శ్రీశైలం కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పిడుగుపాటుతో పాడి ఆవు మృతి

- **రైతుకు రూ. 20వేలు ఆర్థిక సాయం అందించిన సత్యనారాయణ గౌడ్**
- **గ్రామస్థుల హర్షం**



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పిడుగుపాటుతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన యాచారం మండలంలోని మాల్ అనుబంధ గ్రామ పంచాయతీ కిషన్ పల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. కిషన్ పల్లి గ్రామానికి చెందిన రైతు కలకొండ నర్సింహా ఆవును పొలం వద్ద సోమవారం సాయంత్రం కేట్టేసి ఇంటికి వెళ్ళాడు. అర్థరాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో పిడుగు పాటుకు ఆవు మృతి చెందింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సుమారు రూ.70 వేలతో ఆవును కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. పిడుగుపాటుకు ఆవు మృతి చెందడంతో ఇకపై జీవనం ఎలా సాగించాలంటూ బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున నర్సింహ ను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నేత దొంతగొని సత్యనారాయణ గౌడ్ రైతుపొలం వద్దకు వెళ్లి పాడి అవుల మృత్యువాతను చూసి చలించిపోయారు. అనంతరం రైతుకు రూ. 20 వేలు చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా దొంతగొని సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ .. తను ఒక రైతునని, రైతు కష్టం చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగానని చెప్పారు. దీనిపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో దొంతగొని శ్రీకాంత్ గౌడ్ ,వరికుప్పల తిరుమలేష్ , కలకొండ పర్వతాలు , అనుక శేఖర్ , పాల మధుకర్ ,కొత్త అశోక్ , రామలింగం రవి తదితరులు పాల్గొన్నారు...



# కూకట్ పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో బండి రమేష్ బేటి

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ని మూసాపేటలోని కార్యాలయంలో స్థానిక నాయకులతోపాటు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ పరిధిలో గతంలో అనుమతులు పొంది కొనసాగుతున్న పనుల తోపాటు కొత్తగా చేయాల్సిన పనులపైనా వాటి కోసం నిధుల విడుదలపైనా ఇరువురు చర్చించారు. కొత్తగా కొనసాగుతున్న పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందులోబాటులోకి తీసుకురావాలని కోరారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా కమిషన్ చైర్మన్ కు ఉద్యోగ సంఘాల వినతిపత్రం

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో సమూలమైన మార్పులు తేవాలనే లక్ష్యంతో, అలాగే గతంలో నిర్లక్ష్యానికి గురైన ఉన్నత విద్యా రంగాన్ని పునరుద్ధరించాలని. దానికి కావలసిన మౌలిక వసతులతో పాటు నిధులు, నియామకాలు మరియు పరిపాలన పరమైన సంస్కరణలను తేవడానికి ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ చైర్మన్ఆకునూరి మురళి ఐ.ఏ.యస్. (రిటైర్డ్), మంగళవారం ఓయూకు వచ్చారు. ఈ సందర్భంగా మూడు ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి ప్రధానమైన వివిధ సమస్యలు పరిష్కరించలని వినతిపత్రం సమర్పించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 01ఏప్రిల్ 2001 నుండి 31ఆగస్టు 2004 మధ్యలో నియమితులైన ఉద్యోగులకు ఓ.పి.యస్. (OPS) మరియు 01 సెప్టెంబర్2004 నుండి నేటి వరకు నియమితులైన ఉద్యోగులకు సి.పి.యస్. (CPS) లను వర్తింపజేయాలన్నారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వలన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కోఠి ఉమెన్స్ కాలేజీని మహిళా విశ్వవిద్యాలయంగా ప్రకటించి ఉస్మానియా యొక్క పరిధిని తగ్గించడం జరిగిందని అదనంగా తెలంగాణ విద్యార్థినిలకు ఒక్క సీటు కూడా పెరగడం జరగలేదని కావున కోఠి మహిళా కళాశాలను తిరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అప్పగించి నూతన ప్రాంగణంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యోగులకు ఆరోగ్య భీమా స్కీం ను (EHS) ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రకటించాలని, ప్రజా స్వామ్య పద్ధతిలో విశ్వవిద్యాలయాలలో పాలక మండలిలో ( ఈ సి ) బోధనేతర సిబ్బందికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న టైం స్కేల్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, దీనికి ప్రతిగా చైర్మన్ స్పందిస్తూ మీ సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ మూడు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఫతేనగర్ తాండవాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్**

**కూకట్ పల్లి విశాలభారతి:** ఎన్నో ఏళ్లుగా కూకట్పల్లి నాల పక్కన గుడిసెల్లో జీవనం కొనసాగిస్తున్న తండావాసులను సీఎం రేవంత్ రెడ్డి ఆదుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. ఈ సందర్భంగా ఫతేనగర్ తండాలో మాధవరం కృష్ణారావుతో పాటు కూకట్పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ లు కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో కెసిఆర్ ప్రభుత్వం 130 మంది కుటుంబాలలో కొంతమందికి లాటరీ ద్వారా ఇండ్లు మంజూరు చేశారని, మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసముండే వాళ్లకు ఇండ్లు కేటాయించేటట్టుగా తండాలో మిగిలిన కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. అయితే గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు ఈ తాండల్లో పర్యటించారని, సీఎం అయ్యాక ఇప్పుడు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇక్కడ నివాసం ఉండే మిగిలిన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
బుధవారం, 25.09.2024
హైదరాబాద్


# 5లక్షల ఎల్ ఓ సి అందజేత



**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలం కంఠం గ్రామానికి చెందిన ద్యాగ నవనీతకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసిని మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందజేశారు. ఎల్ ఓ సి అందజేయడంతో నిరుపేదలకు అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సూది సాయికుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు అజిగిరి సాయినాథ్, రాములు, ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు



# మొరం రోడ్డు మంజూరు చేయాలని వినతి

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట మండలంలోని కంఠం గ్రామంలో ఎస్సీ, బిసి కులాలకు చెందిన పంట పొలాలకు వెళ్లేందుకు మొరం రోడ్డు మంజూరు చేయాలని మంగళవారం డిసిసి వైస్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు,గ్రామస్తులు బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దాదాపు 20 లక్షల రూపాయలతో మంజూరు చేయాలని కంఠం గ్రామస్తులు కోరారు. పంట చేతికి అందిన సమయంలో రోడ్డు చిన్నగా, ఇరుకుగా ఉండడంతో ట్రాక్టర్ ట్రాలీలు పల్టీలు కొడుతున్నాయని బోధన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# సభ్యత్వ నమోదుతో సత్తా చాటాలి

- పీసరి సతీష్రెడ్డి

**షాబాద్, విశాల భారతి** సభ్యత్వ నమోదులో బీజేపీ కార్యకర్తలు సత్తాచాటాలని బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు పీసరి సతీష్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాని పార్టీ సినియర్ నాయకులు పీసరి మనోమ్రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలన్నారు. ప్రతి బూతాయిలో 200, మండల స్థాయిలో 10 వేలకు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. బీజేపీ పార్టీ జాతీయ నాయకత్వ ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి బూతులో నిర్వహించాలని సూచించారు. పార్టీని గ్రామ స్థాయిలోను మరింత బలోపేతం చేయాలని ప్రతి కార్యక్ష కృషి చేయాలని చెప్పారు. బీజేపీ మాత్రమే దేశం కోసం, దర్మం కోసం పనిచేస్తుందని, నరేంద్ర మోడీ గ్రామాలతో బిజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనిక పనిచేయాలన్నారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పతకాల పట్ల ఆకర్షితులై నేడు యువకులు మహిళలు పెద్దెత్తున తమ పార్టీలో సభ్యత్వం పొందుతున్నాదన్నారు. ఈ కార్యక్రమంలో జేవైఎం మండల అధ్యక్షులు గాదె మహేష్, ప్రధాన కార్యదర్శి హరీష్, నాయకులు (నరేష్), నవీన్, బిడ్డు రాము. రము నరేష్ తదితరులున్నారు.

# జాగ్రత్తలతోనే రోగాలు దూరం

- షాబాద్ ఎంపీడీఓ ఆవర్ణ



**షాబాద్, విశాల భారతి** ప్రజలు ముందు జాగ్రత్తలు పాటిస్తేనే రోగాలకు దూరంగా ఉండొచ్చని షాబాద్ ఎంపీడీఓ అపర్ణ పేర్కొన్నారు. మంగళవారం షాబాద్, చందనవెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో గ్రామ పంచాయతీ సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించి విద్యార్థుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. వైద్య సిబ్బందితో కలిసి పారిశుధ్య నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. జర్వ అనుమానితుల నుంచి వైద్య సిబ్బంది రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ. శ్రీనివాస్, ఏపీక వీరాసింగ్. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులున్నారు.



# గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి

- పారిశుద్ధ పనుల్లో అశ్రద్ధ వహించవద్దు
- డిపిఓ చంద్రమౌళి

**పినపాక, విశాలభారతి:** గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు చాలా ముఖ్యమైనవని డిపిఓ చంద్రమౌళి తెలిపారు. మంగళవారం పినపాక మండలంలో డివిల్ పిఓ సుధీర్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. భూపాలపట్నం, పినపాక,జానంపేట గ్రామపంచాయతీలను సందర్శించి చెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి తయారు చేసే ఎకో బ్రిక్స్ తయారీని సైతం ఆయన పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేటట్లు చూడాలని ఆ చెత్తలో ప్లాస్టిక్ ని వేరుచేసి ఎకో బ్రిక్స్ గాను, కంపోస్ట్ గాను తయారు చేయాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. ఇంటి పన్ను వసూలు విధానంలో జాప్యం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో రెండు రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మన గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని అదే మన గోల్ అని తెలిపారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి

- కృష్ణారెడ్డి



**షాబాద్, విశాల భారతి** గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి(జడ్పీ సీఈఓ) కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో నీటి సరఫరా చేసే నీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులను ఈఈరాజేశ్వర్, డీఈ హరికలతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి పంపులను వాడుకలోకి తీసుకువచ్చే బాధ్యత వాటర్ మెన్లదేనని చెప్పారు. పైపుల లీకేజ్ లు, సింగిల్, త్రీపేజ్ మోటర్ల స్టాటరు రిపేరు చేయడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జదునిక సాంకేతిక పద్ధతులు ఎన్నో అందుబాటులోకి వచ్చాయని వాటిపై కాటర్మెన్లు, సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. టెక్నికల్ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని చెప్పారు. నీటి సంపులు, గేట్వేల్ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో నీటిని సకాలంలో సక్రమంగా, ఎలాంటి ముందులు రాకుండా అందించడంలో వాటర్మెన్ పాత్ర కీలకమన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాపై మంచినీటి సహాయకులు అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామంలో నీటి సరఫరా పథకం కోసం చిన్న పాటి మరమ్మత్తులు, బోరు జావలు చేతి పంపు జోర్ పంపులు, సింగిల్స్ త్రీఫేస్ మోటార్ల హెచ్ఎస్ ట్యాప్, పైప్లైన్ లీకేజీ మరమ్మత్తులు నీటి నాణ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ అపర్ల గీతా ప్రవంతి జరుగుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులు ఎన్నో అందుబాటులోకి వచ్చాయని, వాటిపై వాటర్మెన్లు, సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. టెక్నికల్ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని చెప్పారు. నీటి సంపులు, గేట్వాల్ ప్రాంతాల్లో మురుగునీరు, నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో నీటిని సకాలంలో సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో వాటర్మెన్ పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అపర్ల, గీతా ప్రవంతి, చంద్రమోహన్ తదితరులున్నారు.



# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**ఆమనగల్లు విశాలభారతి :** నిరుపేదలకు సేవలందించడమే లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అని రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ సభ్యులు కొత్త శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి తో కలిసి రీజియన్ చైర్మన్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగన ఉంటుందని రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను అన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న సమయంలో మెగా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ల బృందం వి. దామోదర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సి. వెంకట్ రెడ్డి, కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ డాక్టర్ సంపత్ ల ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి వైద్యుల బృందం డాక్టర్ మానస రెడ్డి, డాక్టర్ అమీరా , మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్, డెంటల్ డాక్టర్ స్నేహలత రెడ్డి, కొత్త శంకరయ్య కుటుంబ సభ్యులు లయన్ కొత్త సాయి కళ్యాణ్, లయన్ కొత్త సాయి రాధాకృష్ణ, రాజేష్, గీతా, క్యాంపుల చైర్మన్ ఓంకారం, పి. అంజిరెడ్డి, పాల్గొన్నారు. ఈ శిబిరంలో 250 మంది టు డి ఈకో పరీక్షలు 250 మందికి కార్డియాల్ పరీక్షలు 300 మందికి జనరల్ పరీక్షలు 50 మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలకు సంబంధించి పరీక్షలు చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు.

**రక్తదాన శిబిరం విజయవంతం:**
తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి లు సందర్శించి క్యాంపులో రక్తదానం చేసిన యువతి యువకులను ఆయన అభినందించారు. లైన్స్ క్లబ్ సభ్యులు ఏ. శేఖర్ రెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, లైన్స్ కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, మోహన్ రెడ్డి, పందుగ అంజయ్య, రక్తదాత మిట్టపల్లి అంజయ్య, బి. వెంకట్, బాలకృష్ణ, జూలూరు రమేష్, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**శాలిగౌరారం, విశాలాభారతి:** వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణితో పాటు 15 మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మాన సమావేశం పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యా రాణి అధ్యక్షతన నిర్వహించారు.మోడల్ స్కూల్ ప్రారంభం నుంచి పనిచేసిన ప్రిన్సిపాల్ రాగిణి తదితర ఉపాధ్యాయుల మూకుమ్మడిగా ఒకేసారి బదిలీ కావడంతో విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు .ఈ సందర్భంగా వల్లాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యాయ, సంఘాలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఉపాధ్యాయులను శాలువాలు, పూల దండల తో ఘనంగా సన్మానించారు. 11 ఏళ్ల పాటు ఉపాధ్యాయులు అంకిత భావం తో ఇక్కడి విద్యార్థులను ఎంతో క్రమశిక్షణతో ఉత్తమ విద్యా బోధన చేసి ఉన్నత విద్యావంతులుగా తయారు చేశారాని పలువురు పేర్కొన్నారు. ఇక్కడికి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు కూడా ఇక్కడి విద్యార్థుల మానసిక పరిపక్వతను అర్థం చేసుకొని విద్యా బోధన చేయాలని చూసించారు.ఈ కార్యక్రమం లో వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్,పిఆర్టియూ, యూటిఎఫ్ మండల అధ్యక్షులు పున్న శ్రీనివాస్,రవి కుమార్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు మారం వేణుగోపాల్ రెడ్డి, బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పులి చిరంజీవి, శీలం భద్రయ్య ప్రదీప్ కుమార్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# జీవో నెంబర్ 25 ను వెంటనే సంహరించాలి

**తొర్రూర్, విశాలభారతి**: జీవో నంబర్ 25 ఉత్తర్వులను సవరించాలని తొర్రూర్ మండలంలోని పిఆర్ టియు ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ తొర్రూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి,పులి ముత్తిలింగం మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు (G.O.Ms.No. 25,) పూర్తిగా అశాస్త్రీయంగా ఉన్నవి, ఈ ఉత్తర్వుల అమలువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుణాత్మక విద్యను పెంపొందించాలనే లక్ష్యం నెరవేరుటకు ఆటంకంగా ఉన్నది. 90 మంది విద్యార్థులు 5 తరగతులకు కేవలం ముగ్గురు (3) ఉపాధ్యాయులు మాత్రమే ఒకరోజులో 18 సబ్జెక్టు బోధించడం, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కార్యక్రమానికి (FLN) సంబంధించి రిపోర్టులు తయారుచేయడం సాధ్యం కాదు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు బోధించేలా ఉపాధ్యాయులను నియమించాలాన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాథమికస్థాయిలో జిల్లాలవారీగా ఉపాధ్యాయుల సంఖ్య మరియు విద్యార్థుల సంఖ్య నిష్పత్తికి అనుగుణంగా మాత్రమే ఉపాధ్యాయుల సేవలను మరింత సమర్ధవంతంగావినియోగించుకునే విధంగా ఉత్తర్వులను సవరిస్తూ తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉపాధి కోల్పోతున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టిఎన్టియుసి నాయకుడు మణి రామ్ సింగ్**



**బెల్లంపల్లి, విశాల భారతి** ఇసుక కొరతతో నిర్మాణ పనులు జరగక ఉపాధి కోల్పోతున్న కార్మికులను ఆదుకోవాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ, ఇసుక రాక నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది అని వారు వాపోయారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద కార్మికులతో ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మధ్యతరగతి కాంట్రాక్టులకు ఉపాధి లేకుండా పోయిందని వారు తెలిపారు. అదేవిధంగా మధ్యతరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకోవాలన్నా కళ కలగానే మిగులుతుందని వారు తెలిపారు. కర్జి జంగాల పెట్ వాగుపై చెక్ డ్యాం నిర్మించడంతో వాగులో నీరు నిల్వ ఉండడం వల్ల, మంచిర్యాల నుండి ప్రత్యామ్నాయంగా ఇసుక తీసుకురావడం జరుగుతుందని వారు తెలిపారు. దానికి మధ్య తరగతి కుటుంబాలు భరించనంత రూ.5500 కట్టిమరి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రత్యామ్నాయంగా ఇసుక అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జేఏసీ నాయకులు కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక తాసిల్దార్ పై వేటు

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**పినపాక, విశాలభారతి:** పినపాక తాసిల్దార్ సూర్య నారాయణ పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సస్పెన్షన్ వేటు వేశారు. మండలంలోని పలు గ్రామాలలో కోర్టు వివాదంలో ఉన్న భూములను, వారసత్వ భూములను అక్రమంగా మరొకరికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే విచారణ లో రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలడంతో బాధ్యుడైన తహసీల్దార్ సూర్య నారాయణ పైన సస్పెన్షన్ వేటు పడింది. జిల్లా కలెక్టర్ అనుమతులు లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకై అహర్నిశలు కృషి



**తొర్రూరు, విశాలభారతి:** ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ పట్టణ మహాసభలో కొమ్మనబోయిన యాకయ్యను పట్టణ కార్యదర్శిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మనబోయిన యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మరియు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు సీపీఎం పట్టణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పిన తొర్రూరు మండల కమిటీకి పట్టణ కమిటీకి జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణ కేంద్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# ఎల్ టిఆర్ కేసులపై అధికారుల నిర్లక్ష్యం

- తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆదివాసి నాయకులు



**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్ర పరిధిలో గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన ఇర్ప వెంకట నర్సమ్మ, వయసు (58) ST కులానికి చెందిన మహిళా కు అరుణాచలాపురం గ్రామ చివారులో S. No:69/1 లో 3 ఎకరాల భూమి 1999సం" నుండి ప్రభుత్వ పట్టా కలిగి ఉన్నారు. అట్టి భూమిని వాజేడు మండలం పాయబాట్ల గ్రామానికి చెందిన కొప్పుల చొక్కారావు, గిరిజనేతరుడు కౌలు పేరు తో అక్రమంగా భూమిని సాగు చేసుకుంటూ,వెంకట నరసమ్మ భర్త 2022 లో మరణించిన అనంతరం ఖాబ్జా చేయటం జరిగింది. ఆ విషయం పై 2022 ITDA ఏటూరునగరం లో LTR కేసు పెట్టి మూడు వాయిదాలకు పూర్తి ఆధారాలతో హాజరు అయినప్పటికి తుది తీర్పు ఇవ్వటం లో అధికారులు నిర్లక్ష్యం వహించటంపై ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి. ఆదివాసి బిడ్డ అయిన ఇర్పా వెంకట నరసమ్మకు న్యాయం జరగకపోతే వాజేడు తాసిల్దార్ కేంద్రాన్ని ముట్టడించి భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు, టీ బుచ్చయ్య, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బోధ బోయిన సురేష్, పాల్గొన్నారు.

# కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.10 లక్షల ప్రొసిడింగ్ అందజేత



**ఆమనగల్లు, విశాల భారతి :** అమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నవచైతన్య కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 10 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ మేరకు ప్రస్తుతం నిర్మాణ దశలో ఐదు లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య కాలనీ వాసులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జంతుక జానయ్య, పులికంటి మైసయ్య, జంతుక బాలరాం, జంతుక శంకర్, జంతుక కిరణ్, బాలకృష్ణ, వగ్గు మహేష్, జంతుక సురేష్, వగ్గు వినయ్, శ్రీను, రాజు, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
బుధవారం,
25.09.2024
హైదరాబాద్


## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం, విశాలభారతి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళ వారం నాడు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




## ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తాం

- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**కరకగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల దీవెనలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు. మాట ఇచ్చినట్లుగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశారని, అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగాలు, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా మొదలైన పథకాలు అమలు చేశామని అన్నారు.అదేవిధంగా మన నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. రైతు రాజ్యం లో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిలిచిందని, అలాగే రైతు రాజ్యంలో పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు 500 రూపాయలు బోనస్ అందిస్తుందన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న పలు సమస్యలను గ్రామ కమిటీ వారు ప్రజల ద్వారా సేకరించి అధిష్టానానికి తెలియజేయాలని అప్పుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.తెలంగాణలో 10 సంవత్సరాల అరాచక పాలనలో ప్రజలందరూ ఇబ్బంది పడ్డారని ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు,యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**తాండూర్, విశాల భారతి** తాండూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. 35 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాద్ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు మండలంలో రూ.6 కోట్ల 65 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తాండూరు మండలం ప్రజలకు త్రాగునీరు ఎల్లంపల్లి నుండీ ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు. నాయకులు ప్రజల సహకారంతో తాండూరు మండలంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమర వీరులకు మరణం లేదు

- కామ్రేడ్స్ ముక్తార్ పాషా,పైలా చంద్రక్క ఆశయ సాధనలో సమిధులవుదాం
- ప్రతిఘటన పోరాటాలతో ఉద్యమిద్దాం

**బయ్యారం, విశాలభారతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు ఎస్కే ముక్తార్ పాషా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి పార్టీ సీనియర్ నాయకురాలు పైలా చంద్రక్క 4వ, వర్ధంతి సభను పురస్కరించుకొని బయ్యారం గాంధీ సెంటర్ నుంచి పురవీధుల గుండా మెయిన్ రోడ్డు వరకు శ్రీ కోదండ రామ చంద్రస్వామి ఫంక్షన్ హాల్ వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీని నిర్వహిస్తూ కామ్రేడ్స్ పాషన్న, చంద్రక్క ఆశయాలను కొనసాగిస్తామని, నినాదిస్తూ పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం శ్రీ కోదండ రామ చంద్రస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగిన వర్ధంతి సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే మదార్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బి భాస్కర్, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు ఆరెళ్ళి కృష్ణ, ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె విశ్వనాథ్ లు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ నాయకుడిగా ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యత లు చూస్తున్న ముక్తార్ పాషా కరోనా మహమ్మారి బారిన పడి నెల రోజుల పాటు కరోలతో పోరాడి 2020 సెప్టెంబర్ 24న అమరుడైనరన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల మారుమూల గ్రామంలో గుండాలలో జన్మించి కామ్రేడ్ ముక్తార్ పాషా తను చదువుకుంటున్న రోజులలో పిడిఎస్యు ఉద్యమంలో చురుకైన పాత్రని పోరాటాలని నిర్వహించాడు. విద్యార్థి నాయకుడిగా పనిచేస్తున్న క్రమంలో పార్టీ ఆదేశాల మేరకు చదువును డిగ్రీ మధ్యలోనే వదిలేసి, పూర్వ ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలో గల పెంకు ఫ్యాక్టరీ యూనియన్ స్థాపించి కార్మికులపై, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు పాషన్న, పార్టీలో కార్మిక రంగంలో పని చేస్తూ అచంచలుగా ఎదిగి పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగాడని అన్నారు. పాషన్న ఖమ్మం వరంగల్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిఘటన పోరాట పంథాను ముందుకు తీసుకుపోవడంలో సజీవంగా ఉంచడంలో కీలక భూమిక పాత్రను పోషించాడు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్ కే బాబన్న, సరిపుద్దిన్, జీవన్, రామచంద్రు, కోటక్క, ఉపేందర్ పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, గణేష్, నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకన్న, వీరన్న, రంగన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతిగా వ్యవహరించాలి

- రైతులకు గిట్టుబాటు ధర కోసం ఎల్లప్పుడు ప్రయత్నిస్తూనే ఉండాలి
- రైతులు దళారులను నమ్మొద్దు
- ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి





**వనపర్తి, విశాల భారతి:** రైతుల పక్షాన ఉంటూ ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా ఉండాలని ఎమ్మెల్యే మేఘ రెడ్డి అన్నారు. పెబ్బేరు మార్కెట్ యార్డుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మండల అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మార్కెట్ యార్డు కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి తన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, రూ. 18000 కోట్లతో వ్యవసాయ రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పంట పండించే రైతులందరికీ రైతు భరోసా ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెబ్బేరు సంత ఆసియా లోనే అతిపెద్దది అని, దీనికి ఉన్న 30.20 ఎకరాల స్థలాన్ని ఎవరూ కబ్జా చేయకుండా ఫెన్సింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్పర్సన్ గా గౌని ప్రమోధిని, ఉపాధ్యక్షులు గా విజయవర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా ఎరపగ ఆంజనేయులు, బత్తుల కవిత,ఎరసాని రామన్ గౌడ్,సయ్యద్ షాహీన్ బేగం, పెద్దింటి రామకోటి, బి. కృష్ణయ్య, ఈ. నరసింహా నాయుడు, మధుగాని శంకర్,కాట్రావత్ వెంకటేష్ నాయక్ మోతే రాముడు, ఆర్. చంద్రకళ, ఏటుకూరి బుచ్చయ్య, చైర్మన్ పీఏసీఎస్, శ్రీరంగాపురం జగన్నాథ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ శాఖ అధికారి స్వరన్ సింగ్, వనపర్తి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, పాలక వర్గ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.




## పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభల కరపత్రం ఆవిష్కరణ

**సూర్యాపేట, విశాల భారతి** పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా పి.డి.ఎస్.యు (50 వసంతాల) అర్ధ శతాబ్దోత్సవ సభల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ 1974 సం,లో పి.డి.ఎస్. యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్యా రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నారు. 50 ఏళ్లలో జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,కొలా శంకర్,చేరాలు, మారోజు వీరన్న,రంగవల్లి ,యానాల విరరెడ్డి, లాంటి ఎందరో విద్యార్థి రత్నాలు తమ బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4న, హైదరబాద్ లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీ లో 24న జరిగే పి.డి.ఎస్.యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ, ప్రస్తుత పి.డి.ఎస్.యూ కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు షారోని, పవిత్ర, రాజేశ్వరి, సౌమ్య, మహేష్, నవీన్, తరుణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సి రెడ్డి

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలో బుర్ర ప్రమీల(55), అప్పిడి సోమిరెడ్డి మరణించగా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి మంగళ వారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం సీతారాంపురం,కడవెండి గ్రామాలలో చీమల బీరయ్య,ఇల్లందుల ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకి పూలు చల్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడసానుభూతిని తెలిపారు. కడవెండి గ్రామానికి చెందిన బాషిపాక బిక్షపతికి ఇటీవల కాలుకి సర్జరీ కాగా వారిని పరామర్శించారు. దేవుని గుట్ట తండాలో బానోతు రాము ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. దేవుని గుట్ట తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ భాస్కర్ ఇటీవల కాలకి సర్జరీ కాగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,జిల్లా నాయకులు,మండల నాయకులు ,యూత్ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,ఎన్ఎస్యూఐ నాయకులు, మహిళ నాయకులు, తదితరులున్నారు.



## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- కడ్తాల సిఐ శివప్రసాద్


**ఆమనగల్లు, విశాల భారతి:** లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కడ్తాల బస్టాండ్ ఆవరణలో లయన్స్ సభ్యులు బిచ్చా నాయక్ తండ్రి సిత్య నాయక్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కడ్తాల్ ఎమ్మార్వో ముంతాజ్, ఎస్సై వరప్రసాద్, క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డితో కలిసి కడ్తాల సిఐ శివప్రసాద్ ప్రారంభించారు. అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిఐ శివ ప్రసాద్ అన్నారు. నిరుపేదలకు సేవలందిస్తున్న లయన్స్ బృందాన్ని ఆయన అభినందించారు. 450 మందికి అన్నదానం చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో తేప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బిక్కయనాయక్, భాస్కర్ రెడ్డి, వేణుగోపాల్, చేకూరి వెంకటేష్, కార్యదర్శి దోనాధుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, లయన్స్ సభ్యులు కే రామ్ రెడ్డి, పి. వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గంప శ్రీను, ఎం. అంజయ్య, గూడ రాజేందర్, రామచందర్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, జగన్, చంద్రు, బలరాం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పది వేల ఆర్థిక సాయం అందజేత

**వేల్పూర్ విశాల భారతి :** పచ్చల నడుకుల గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్త జాపిరి రమేష్ సోదరుడు మహేష్ మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పచ్చల నడుకుడా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డబ్బులను జాపరి మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముత్యాల సునీల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితా పారదర్శకంగా రూపొందించాలి



**వనపర్తి, విశాల భారతి:** తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితా పై సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవల్ అధికారి ఉండాలని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి కొత్త ఓటర్ల నుండి ఫారం 6 తీసుకోవడం, మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన వారి వివరాలు ఫారం 8 లేదా 7 లో తీసుకోవడం జరగాలని సూచించారు. బూత్ లెవల్ సుపర్వైజర్లు, ఏ.ఈ. అర్.ఓ లు పక్కగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కోసం ప్రతిపాదనలు సిద్ధంగా ఉంచుకొని ఈ ఆర్.ఓ నెట్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులు ప్రింటింగ్ నిమిత్తం వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. మరణించిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆర్డీఓను ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, వనపర్తి తహసిల్దార్ చాంద్ పాషా, ఈ డి.యం. విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరాజుపల్లి గ్రామపంచాయతీలో పోషణ మాసం

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి, గ్రామంలో పోషణ మాసం సందర్భంగా అన్నప్రసన కార్యక్రమం, ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసన తదనంతరం వారు మాట్లాడుతూ, చిన్న పిల్లల నుండే పల్లీలు, నువ్వులు, బెల్లం,ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,అన్ని పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి, గర్భిణీలు ప్రతిరోజూ మంచి విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి, బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టాలి, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చి ఏడవ నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలి. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం రోజుకు 100 గ్రాముల చొప్పున ఇవ్వాలి, గర్భిణీ స్త్రీలు రోజువారి ఆహారంలో తప్పనిసరిగా పప్పు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలి. బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తో మొదట గరిట జారుడుగా, తరువాత కొంచెం పేస్టులాగా వన్ ఇయర్ వచ్చిన పిల్లలకు పెద్దలు తీసుకోవాలని అన్ని ఆహార పదార్థాలు ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది. చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఎదగాలి అంటే అందుబాటులో ఉండే ఆహార పదార్థాలలో 24 రకాల ఆహార పదార్థాలు చేసి పెట్టాలని బాలింతలకు, తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుచిత్ర,గ్రామ కార్యదర్శి మధూకర్, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయులు మేకపోతుల రేణుక, కొమ్ము మంగ, సిఎ మహేశ్వరి,ఆశా వర్కర్ శారద, ఆయాలు లక్ష్మీ, శంకరమ్మ మరియు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



## దేశంలోనే అత్యంత సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి

- మరుగున పడ్డ చరిత్రలను తిరగరాసిన ఘనత బిజెపికి చెల్లింది
- బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము

**వనపర్తి, విశాల భారతి:** బిజెపి పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం మొదలైనప్పటి నుంచి చిన్న, పెద్ద, ముసలి ముతకా అనే భేదభిప్రాయాలు లేకుండా బిజెపి పార్టీ సభ్యత్వానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిస్తున్నారు. పార్టీ సభ్యత్వం ప్రారంభం నుంచి కొనసాగుతున్న కార్యక్రమం విశేష స్పందన వచ్చిందని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. దేశ సేవలో తనదైన ముద్ర వేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. అలాంటి పార్టీలో పనిచేస్తుండం ఇంతగా తృప్తినిస్తుందని అన్నారు. యువత బిజెపి పార్టీ సభ్యత్వానికి మొగ్గు చూపుతున్నారని అన్నారు. భావితరాల భవిష్యత్తు బిజెపి పార్టీతోనే సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి హిందుత్వాన్ని మరింత బలోపేతానికి శ్రీకారం చుట్టేందుకు కంకర బద్ధులు కావాలని ఆకాంక్షించారు. అలాగే ఓబీసీలకు 10% రిజర్వేషన్ ఇవ్వడంలో నరేంద్ర మోడీ ఘనతనేని అన్నారు. ఈ కార్యక్రమంలో అలివేలమ్మ, నరేందర్, ప్రభాకర్, వెంకటేష్, గోపి పాల్గొన్నారు

# వరి పంటకు నివారణ చర్యలు తీసుకోవాలి



**ధర్పల్లి విశాల భారతి:** వరిలో దోమపోటు, బాక్టీరియాలు ఎండు ఆకు తెగులు, కంకినల్లి వంటి బ్యాక్టీరియా కోసకుండ రైతులు సకలంలో నివారణ చర్యలు తీసుకోవాలని ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో వరి పంటని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. బ్యాక్టీరియా ఎండాకు తెగులు సోకిన పంట కొనాల నుండి కింది వరకు అంచుల వెంబడి గోధుమ వర్ణంలో ఎండిపోవడం జరుగుతుంది. బ్యాక్టీరియా ఎండాకు తెగులు గమనించిన రైతులు పొలానికి యూరియా వేయడం కొన్ని రోజులు ఆపాలి అలాగే మూరెట్ ఆఫ్ పొటాష్ (MOP) 25 కేజీలు ఒక ఎకరానికి వేసుకొని పొలంలో నీరు ఒక మడిలో నుండి మరొక మడిలో వెళ్ల కుండా నీటిని ఆపి స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలి. అలాగే సుడిదోమ నివారణకు పైమెట్రోజైన్ 120 గ్రాములు లేదా 10% ట్రైఫులుమెజో ఫైరిం 94 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి, ఫ్లూపైరిమిన్ 10% 400ml ఒక ఎకరానికి పిచికారి చేయాలి. కావున రైతులు వరిలో కంకి నల్లి ఉధృతి గమనించినట్లయితే ప్రొపర్గైట్ 57% 200ml 250ml లేదా స్పైరో మెసెఫిన్ 240sc 200ml ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.వెంకటేష్, ఏఈఓ.మనోజు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలి

▸ ప్రిన్సిపాల్ ధనరాజ్



**చింతపల్లి విశాల భారతి** నేటి సమాజంలోని యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణించి విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాన్ని దేశభక్తిని అలవర్చుకోవాలని చింతపల్లి ఏ జే ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆలుకా జయేంద్ర రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు జూనియర్ కళాశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక సిబ్బంది కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల ఆవరణ చుట్టుపక్కల ఉన్నటువంటి పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ధనరాజ్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చిన్ననాటి నుండి దేశభక్తి సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో నేటి యువతరాణించినప్పుడే సమాజంలో ఒక గుర్తింపు వస్తుందన్నారు. నేటి యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ త్రాగి ఉన్నదని అందుకు కట్టుబడి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు నవ సమాజం కోసం ముందు అడుగు వేయాలన్నారు. సంఘ సేవ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి ముందుకు వెళ్లాలన్నారు. యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణించి దైవభక్తిని సేవా భక్తుని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందికిరణ్ కుమార్, వాసు రామ్, రామస్వామి, లింగస్వామి, ప్రభాకర్, అంజయ్య, కాంతయ్య, సురేష్, సిబ్బంది అండాలు, అనంతలక్ష్మి, పరిపూర్ణాచారి, ఔట్సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

▸ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్

**చింతపల్లి విశాల భారతి** భారతీయ జనతా పార్టీలో చేరడం అంటే దేశ అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందించడానికి సహకరించడమే అని అన్నారు. విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనముని రాములు సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కోఆర్డినేటర్ గోపిడి అనిల్ రెడ్డి మాట్లాడుతు భారత ప్రధాని నరేంద్ర మోది సంకల్పించిన వికసిత్ భారత్ కళా సహకారం కావాలంటే బిజెపిని మరింత బలోపేతం ఈ దేశంలో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. భారతీయ జనతా పార్టీలో చేరడం అంటే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం లాంటిది. దేశంలో సుపరిపాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీలో చేరడం కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. బిజెపి సభ్యత్వం కోసం అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. చింతపల్లి మండలంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు ప్రతి బూతులో గడప గడపకు బిజెపిని తీసుకెళ్లి రాబోవు స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలో అత్యధిక సర్పంచులు, వార్డు సభ్యులు , ఎంపీటీసీ జెడ్పిటిసిలను గెలిపించుకోవడం కోసం ఇప్పటినుండే గ్రామాలలో అత్యధికంగా సభ్యత్వాలు చేసి గెలేపే లక్ష్యంగా ప్రాణాలిక చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వేన్నం శేఖర్,, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాంగిర్ బాయ్, మండల ఉపాధ్యక్షులు కుందేళ్ల చెన్నయ్య, యువమోర్చా మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం గజ్జ అభినవ్ , బూతు అధ్యక్షులు జక్కుల రమేష్,నేతల ఆంజనేయులు, మొగిలమోని రవి, పాలకూర రాజు, విక్రమ్ సింగ్ గడ్డి మహేందర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు



# వెల్జాల్లో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి

**ఆమనగల్లు, విశాల భారతి :** తలకొండపల్లి మండలం వెల్జాల్లో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని నాయకులు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్జాల్లో ఆసుపత్రి ఏర్పాటుతో 15 గ్రామాల ప్రజలకుసౌకర్యంగా ఉంటుందని వారు చెప్పారు. ఆసుపత్రి లేక 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్ర ఆసుపత్రికి వెళ్లలేక ప్రజలు తీరు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మూడవ స్థానంలో రామగుండం పోలీస్ కమీషనరేట్




**రామగుండం, విశాల భారతి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య వారి పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం, వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మూడవ స్థానం పొందడం జరిగింది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐజీ అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలి

▸ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలంలోని గత ప్రభుత్వం హయాంలోని 75 మంది వీఆర్ఏలుగా కొనసాగినానంతరం వారి విద్యా అర్హత అనుసరించి రికార్డ్ అసిస్టెంట్లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్లు కల్పించి క్రమబద్ధీకరించిన అనంతరం 75 మందిలో మిగిలిన 15 మందికి కారుణ్య వారసత్వ నియామకాన్ని చేపడతామని ప్రభుత్వం జీవో నెంబర్ 80 85 ప్రకారం క్రమబద్ధీకరిస్తామని చెప్పినప్పటికిని ఇప్పటికి క్రమబద్ధీకరించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు గంగమల్లు అన్నారు. రాష్ట్రంలో 2055 మంది వీఆర్ఏ లుగా కొనసాగుతున్న సమయంలో 16,758 వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించి మిగిలిన 3,797 మందికి వారసత్వ కార్య నియమాకాలు చేపడతామని చెప్పిన ఇంతవరకు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమోషన్లు కల్పించే సమయంలో మిగిలిన వీఆర్ఏల కుటుంబాల వివరాలను సేకరించినప్పటికిని ఈ విషయంపై ఉచితకపోవడం శోషణీయమని వారు వాపోతున్నారు. ఈ విషయంపై జీవోలు జారీ చేసినప్పటికిని ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించి కారుణ్య, వారసత్వ నియామకాలు చేపట్టి తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే ఈ విషయంపై రాష్ట్ర స్థాయిలో అధికారులకు తమ గోడును వెల్లబోసుకున్నామని కానీ ఇప్పటికీ ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రస్తుతం భూమాత చట్టంలో ఉన్న చట్టాలను అనుసరించి ఉత్తర్వులను జారీ చేయాలని తాసిల్దార్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు బాలు, వీఆర్ఏలు అశోక్, శ్రీను, వినోద్, లింగన్న పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**వేల్పూర్, విశాల భారతి** అమీనాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసిన రఘునాథ్ నాగమణి ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో పాఠశాల తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాంగోపాల్ మాట్లాడుతూ బదిలీ అనేది బాధాకరమైన విషయం అయినప్పటికీ వృత్తిరీత్యా తప్పదని అన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువు చెప్పిన గురువుల పేరు ప్రతిష్ట లను నిలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, విజయ్ కుమార్, శ్రీనివాస్, రాములు, నాగేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో మంత్రుల పర్యటన

**వనపర్తి, విశాల భారతి ::** ఉమ్మడి పాలమూరు జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ సుడిగాలి పర్యటన చేయనున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎడమ జలాశయాలు, ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న రిజర్వాయర్లను పరిశీలించనున్నారు. వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాలో పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

# 21 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**సైదాపూర్, విశాల భారతి :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని జాగిరిపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ఎస్సై తిరుపతి హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, పిసి చట్ల అంజనేయులు సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా శంకరపట్నం మండలం వంకాయగుడెం గ్రామానికి చెందిన చిన్న బత్తుల రాజయ్య అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ చేసిన 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , అలాగే మరో వ్యక్తి బోమ్మల రామారం బోనగిరి గ్రామానికి చెందిన హేరావత్ మోతిలాల్ వద్ద 5 క్వింటాళ్ల పట్టుకోని ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




# రోడ్లపై చెత్త వేయకూడదు

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వామ్యం కావాలి

**ఆమనగల్లు, విశాల భారతి ::** స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని అమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి మానవహారం నిర్వహించి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రోడ్డుపై చెత్త ఉన్న ప్రదేశాల్లో చెత్తను తొలగించి చెత్త వెయ్యకూడదని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వార్డు ఆఫీసర్లు ఎస్ఎచ్జీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఎల్ఓసి అందజేత



**వేల్పూర్ విశాల భారతి :** మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామానికి చెందిన సిహెచ్ రమేష్ అనారోగ్యంతో బాధపడడంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి విన్నవించడంతో ఆయన రమేష్ వైద్య చికిత్స నిమిత్తం రూ.2,50,000 ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వో సి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముత్యాల సునీల్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. పేదవారికి సహాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని అన్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన నిర్వహించాలి



**వేల్పూర్, విశాల భారతి** ప్రస్తుతం దేశంలో ప్రవేశపెట్టిన కొత్త చట్టాలు అమలుపై జర్నలిస్టులకు కొత్త చట్టాల అమలు మీడియా పాత్ర పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ నిజాంబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ కు టీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనర్ ను జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ ప్రధాన కార్యదర్శి అరవిందు బాలాజీలు కలిసి జర్నలిస్టులకు కొత్త చట్టాలు ఐపిసి సిఆర్పిసి ఎవిడెన్స్ యాక్ట్ లపై అవగాహన నిర్వహించినట్లయితే జర్నలిస్టులకు భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ పాత్రికేయులకు అవగాహన కార్యక్రమాలు త్వరలో నిర్ణయించి మీడియా ప్రాముఖ్యతను కూడా తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.




# గర్భిణి స్త్రీలు పోషకాహారం తీసుకోవడంలో శ్రద్ధ వహించాలి

▸ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి

**మునుగోడు, విశాల భారతి :** గర్భంలో శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించేంతవరకు, గర్భిణీలు ప్రతిరోజు మంచి విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి. బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టాలి. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చి ఏడవ నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలి, అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం రోజుకు గ్రాముల చొప్పున ఇవ్వాలి, గర్భిణీ స్త్రీలు రోజువారి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలి అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు విలువ కలిగిన చిరుధాన్యాలు, మొలుకలు, రాగులు, సజ్జలు, జొన్నలు, బెల్లం, మునగాకు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని, దానివల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత, అంగన్వాడీ టీచర్ మల్లమ్మ,ఆశా వర్కర్ నకరకంటి లక్ష్మి, గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పోషకాలతోనే తల్లి బిడ్డ క్షేమం



**ఆమనగల్లు, విశాల భారతి ::** పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చు అని సిడిపిఓ శాంతి రేఖ అన్నారు. ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టులో మంగళవారం పోషకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ మంజులదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతిరేఖ మాట్లాడుతూ.. పోషకాలతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. బాలింతలు గర్భిణీలు చిన్నారులకు విధిగా పౌష్టికాహారం అందించాలన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. శిశువుకు తల్లిపాలు తప్పక పట్టించాలన్నారు. అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించి ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ఓ తిరుపతిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను చంపిన భార్య

**సూర్యాపేట, విశాల భారతి :** మరొక వ్యక్తితో పెట్టుకున్న అక్రమ సంబంధానికి తన భర్త అడ్డుగా ఉన్నాడని భావించి భర్తను హత్య చేసిన సంఘటన సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసు సంబంధిత వివరాలను సూర్యాపేట రూరల్ సిఐ వై.సురేందర్ రెడ్డి మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట మండలంలోని హనుమ నాయక్ కు చెందిన ధరావత్ కౌసల్య అదే తండాకు చెందిన మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని చెప్పారు. తన అక్రమ సంబంధానికి భర్త ధరావత్ సైదా తరచూ అడ్డు వస్తూ గొడవ పడుతుండడంతో అతన్ని అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ చేసింది. అందుకు గాను ఆగస్టులో భర్త సైదా తాగి వచ్చి తన ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి సుమారు 11:30 సమయంలో సైదాను గొడ్డలితో కణతపై నరికి హత్య చేసింది. కాగా భర్త తాగి వచ్చి చెక్క బల్ల అంచుపై పడి చనిపోయాడని అందరినీ నమ్మించింది. తండ్రి హత్యను చిన్న కొడుకు వినోద్ చూడగా, ఆమె అతన్ని బ్రతిమిలాడి, హత్య విషయం బయట తెలిస్తే తను జైలుకు పోతానని, మీరు బ్రతకడం కష్టమవుతుందని నమ్మించింది. అందుకు భయపడిన వినోద్ ఈ విషయం ఎవరికీ చెప్పకుండా దాచాడు. కాగా ఈ నెల 22న కౌసల్య తన చిన్న కొడుకు వినోద్ తో గొడవ పెట్టుకుంది. కోపోద్రిక్తుడైన వినోద్ తండ్రిని మన తల్లి కౌసల్యనే హత్య చేసిందని, అన్న సాయి కుమార్ తో చెప్పాడు. దీంతో ఈ నెల 23న సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో అతను ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకున్న రూరల్ ఎస్సై బాలు నాయక్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచనల మేరకు డీఎస్పీ జి.రవి ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సీఐ వై. సురేందర్ రెడ్డి విచారణ చేపట్టి మంగళవారం నేరస్థురాలైన ధరావత్ కౌసల్య ను అరెస్టు చేసి, హత్య కు ఉపయోగించిన గొడ్డలిని సీజ్ చేసి నిందితురాలిని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
బుధవారం, 25.09.2024 హైదరాబాద్


# బోటానిక్ హెల్త్ కేర్ తనిఖీ



**చౌటుప్పల్, విశాలభారతి:** బోటానిక్ హెల్త్ కేర్ (యూఎస్ ఎఫ్ డి ఎ) తనిఖీని జీరో అబ్జర్వేషన్లతో విజయవంతంగా క్లియర్ చేసినట్లు కంపెనీ సీఈవో డాక్టర్ ఎస్ విజయ కుమార్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్ళసింగారం లో ఉన్న బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో (యూఎస్ ఎఫ్ డి ఎ) అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జీరో అబ్జర్వేషన్లతో విజయవంతంగా క్లియర్ చేసినందుకు పరిశ్రమను అధికారులు మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ..షార్ట్ నోటీసుతో కంపెనీ ఎదుర్కొన్న తొలి (యుఎస్ ఎఫ్ డి ఎ) ఆడిట్ ఇదని తెలిపారు. అత్యున్నత ప్రమాణాలు, నిబంధనలకు లోబడి ఉండాలనే మా నిబద్ధతకు ఇది నైతిక విజయాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ అద్భుతమైన మైలురాయిని సాధించినందుకు పరిశ్రమ బృందాన్ని, పరిశ్రమ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ ఆర్ శాస్త్రి అభినందించారు. బొటానిక్ హెల్త్కేర్ ఔషధ మూలికలు, సుగంధ ద్రవ్యాలతో సహా ఆర్గానిక్ బొటానికల్స్ నుండి పొందిన అధికనాణ్యత సారాలను తయారు చేయడం మా యొక్క పరిశ్రమ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ పదార్థాలు ప్రముఖ ఆరోగ్య ఉత్పత్తులు, సహజ ఆహార రంగులు, ఆయుర్వేద బొటానికల్ ఎక్స్ ట్రాక్టులు మరియు సౌందర్య సాధనాలలో ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడుతుండడం మా యొక్క పరిశ్రమకు గర్వకారణమని తెలియజేశారు. మునుముందు బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మా యొక్క పరిశ్రమ ద్వారా మంచి విజయాలను సాధిస్తామని ఆరోగ్య ఉత్పత్తులను పెంపొందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ జి కిన్ని, డాక్టర్ సాజీ వాసుదేవన్, ఎన్ కృష్ణమూర్తి, ఏ శ్రీరామ రెడ్డి, సెంథిల్ కుమార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మంచి ఆలోచనతో పనిచేస్తుంది

- సాగర్ కాల్వకు పడిన గండ్ల పూడ్చి వేత పనుల పరిశీలనలో మంత్రి ఉత్తమ్



**నడిగూడెం, విశాలభారతి:** పంటలు నష్టపోకుండా సాగర్ ఎడమ కాలువకు రేపు నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు పడిన గండ్లకు చేపట్టిన మరమ్మత్తు పనులను కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో మేమందరం కలిసి మంచి ఆలోచనలతో సంపూర్ణంగా పనిచేస్తున్నామని సంపూర్ణంగా పనిచేస్తున్నామని తెలిపారు ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు వరదలకు నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టిందని తెలిపారు. సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడిన 48 గంటల్లో ఎస్టిమేషన్ వేసి నిధులు మంజూరు చేసి తక్కువ సమయంలో మూడు రోజుల్లోనే టెండర్లు పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన గండ్ల పూడ్చవేత మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. కొంత మేరకు నీటిని విడుదల చేసి పంటలు నష్టపోకుండా చర్యలు తీసుకున్నామని మా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. గండి పూడ్చివేత పనులలో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు అని రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని పంటలు నష్టపోకుండా నీటి విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ సిఇ రమేష్ బాబు , ఎస్ ఈ శివ ధర్మ తేజ, ఈఈ రామ కిషోర్, డిఈఈ రఘు, జేఈ సత్యనారాయణ పీసీసీ డెలిగేటి సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం

**మరిపెడ, విశాలభారతి:** ఉమ్మడిఎడ్జెర్ల అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ సుధా మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో మాసం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు , పాలు ,పిండి, సంబంధించింది పదార్థాలను ఏరోజు ఎవరికీ పంపిణీ చేయాలనేది సంబంధించిన పిల్లలు తల్లిదండ్రులకు నిష్టమైన రీతిలో తెలియపరచాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పి సుధ, బి రమాదేవి, బి కమల,బి విజయ,ఎం ఉమ, బి సుభద్ర, కె.రమణ, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో విద్యార్థిని అంజన శ్రీ ప్రతిభ



**ఆర్మూర్, విశాల భారతి:** ప్రజ్ఞ వికాస్, తస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వ్యాసరచన పోటీలో నందిపేట్ మండల కేంద్రం లోని నవోదయ హై స్కూల్ విద్యార్థిని డి అంజన శ్రీ జిల్లా మొదటి స్థానంలో పథకం సాధించడంతో నవోదయ హై స్కూల్ కరస్పాండెంట్ పి. రమేష్ అభినందించారు. ప్రశంస పత్రం అందజేసి సన్మానించారు. జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయిన వారికి ఆగస్టు 7 తేదీ నాడు త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాయితీపై వంట నూనె సరఫరా చేయాలి

- సిపిఐ డిమాండ్

**పాలకీడు, విశాలభారతి:** హిందువుల పండుగలైన దసరా, దీపావళి త్వరలో రానున్నందున రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీపై వంటనూనెలు, పంచదార, పప్పు దినుసులను అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన పాలక వీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సాకుగా చూపించి, బ్లాక్ మార్కెట్ దారులు ఉల్లిగడ్డ మొదలుకొని అన్నీ నిత్యజీవితావసర వస్తువులను గోదాముల్లో దాచి పెట్టి, కృత్రిమ కొరతసృష్టించి, ఇష్టారాజ్యంగా ధరలు పెంచి, పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న చౌక దుకాణాల ద్వారా కేరళ ప్రభుత్వం మాదిరి 10 రకాల నిత్య జీవితవసర వస్తువులను ప్రజలకు సబ్సిడీపై అందించాలని ఆయన కోరారు. దేశంలో పామాయిల్ రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 20 శాతం దిగుమతి సుఖం తగ్గించిందని దీనివల్ల నూనె ధరలు తగ్గుతాయని పసిగట్టిన డీలర్లు ఉన్న సరుకులు బ్లాక్ మార్కెట్కు చేరవేస్తున్నారని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని స్థానిక వ్యాపారులు కూడా సరుకుల ధర పెంచి అమ్ముతున్నారని దీంతో ఒక్కసారిగా పామాయిల్ ధర కేజీకి 20 రూపాయలు పెరిగిందని అన్నారు. వారి వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఉన్నారు.

# స్థానిక ఎన్నికల ముందు కొత్త భయం

- అనుభవం లేని ఆవేశపరుల చేతిలో గ్రామ అధ్యక్ష పదవులు

**నర్సింహులపేట, విశాలభారతి:** మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీలలో గత కొద్ది రోజుల క్రితం జిల్లా నాయకుల సమీక్షంలో అధికార పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అని ఎన్నుకోన్నారు. కొంతమంది గ్రామ నాయకులు వారి స్వలాభం కోసం అనుభవం లేని వారి చేతిలో పార్టీ బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది, కానీ వారి దురుసు ప్రవర్తన వల్ల సీనియర్ నాయకులపై అసభ్య పదజాలంతో మాట్లాడడం చర్చనీయ అంశం ఈ తీరును ఇలాగే కొనసాగిస్తే రాబోయే స్థానిక ఎన్నికలలో అధికార పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగులుతుంది. గ్రామ పార్టీ నాయకుల దూర్సు ప్రవర్తన నిదర్శనం గత సీనియర్ నాయకులు బి ఆర్ యస్ మాజీ ఎమ్మెల్యే ఓటమి తీరేనని గుసగుసలు వినిపిస్తున్నాయి.



# మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన గుడిపూడి నవీన్ రావు

**మహబూబాబాద్, విశాలభారతి:** నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడబ్ల్యూజే, ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తలూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# మతోన్మాద పాసిష్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు

**మహబూబాబాద్, విశాలభారతి:** మతోన్మాద పాసిష్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం అని బ్రాహ్మణీయ హిందూ పాసిష్టు కూలోన్మాద దాడులకు హత్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎమ్మెల్యే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు జ్యోతిరావు బాపూ లే స్థాపించిన సత్య శోధక్ 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల వారోత్సవంలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని జ్యోతిరావు బాపూ లే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కామ్రేడ్ మండలం వెంకన్న మాట్లాడుతూ భారతదేశంలో నిచ్చెన మెట్ల లాగా ఉన్న కుల వ్యవస్థను వ్యతిరేకంగా సతీసహగమనం వ్యతిరేకంగా స్త్రీలకు విద్యను అందించాలని తన లక్ష్యంతో సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి చైతన్య పరచడం కోసం సత్య శోధక అనే సంస్థను ఏర్పాటు చేసి కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను పూలే ముందుకు తీసుకొచ్చి అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించారు. నేడు మనదేశంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులం పేరుతో మతం పేరుతో ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీల పై దాడులు హత్యలు వారికి అండగా ఉన్న రచయితలు విలేకరులు మేధావుల పై హత్యలు దాడులు తినే తిండి పై ఆంక్షలు ఇలాంటి అనేక సమస్యలపై ప్రశ్నించే వాళ్లను అర్బన్ నక్సల్స్ పేరుతో కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడం లాంటి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే స్థాపించిన సత్య శోధక్ స్పూర్తితో హిందూ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా కులోన్మాదా నికి వ్యతిరేకంగా కుల నిర్మూలనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న, డివిజన్ నాయకులు సామ పాపయ్య, తెలబోయిన లక్ష్మయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బర్, పట్టణ నాయకులు తెలబోయిన కృష్ణ ,కుక్కమూడి యాకయ్య, నూకల మురళి, ఎండి కవిత ,కళ్యాణి, అల్లి ఆకాంరం, కందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- దసరా పండుగ టార్గెట్ ఫ్రీ ఆఫర్లు రివార్డులు, ఆఫర్లు వాట్సప్ మెసేజ్ లు పంపుతారు
- ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:** అక్టోబర్ 2న దసరా నవ రాత్రుల పండుగ ఉండడంతో దానిని టార్గెట్ గా చేసుకొని కొందరు సైబర్ నేరగాళ్లు దసరా శుభాకాంక్షలు, అంటూ మెసేజ్లు పంపించి మీ ఫోన్ పే, గూగుల్ పే లో రివార్డు వచ్చింది అంటూ లింకులు పంపుతారు. ఆ లింకులు క్లిక్ చేస్తే మన బ్యాంకు ఖాతా లో నుంచి డబ్బులు మాయం చేస్తారు అని ఏదుల్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. కొత్త నెంబర్ల నుంచి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ మొబైల్ కి వచ్చే ఓటీపీలు అడిగితే ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించారు, ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్ ద్వారా, వామ హస్తం సామాజిక మాధ్యమాల్లో లింకులు పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్లైన్లో జాబ్స్ ద్వారా వర్క్ ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కావున జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని సూచించారు. అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరగాళ్ల మాయలో అధికంగా చదువుకున్న వాళ్ళు కూడా పడుతున్నారని ఆయన తెలిపారు. అపరిచితమైన కాల్స్ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.




# ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మరిపెడ, విశాలభారతి:** మరిపెడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ టి. జీవన్ కుమార్ మాట్లాడుతూ యన్ యస్ యస్ ప్రాధాన్యత, ప్రస్తుత సమాజంలో యన్ యస్ యస్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే ఈ సంవత్సరం యన్ యస్ యస్ థీమ్ "ప్లానెట్ టు ప్లాస్టిక్" అని , అలాగే విద్యార్థులు సమాజంలోకి వెళ్లి శ్రమ విలువను తెలుసుకోవాలి మరియు శ్రమ ను గౌరవించేటట్లుగా ఉండి సమాజానికి సేవ చేస్తూ తమ భవిష్యత్తుని ఎలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలో విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ విభాగ అధిపతి డాక్టర్. గట్టిగుండె. వెంకయ్య మాట్లాడుతూ యన్ యస్ యస్ఎలా ఆవిర్భవించింది, విద్యాసంస్థల్లోకి ఎందుకు ప్రవేశపెట్టారు ,విద్యార్థులు ఎందుకు సమాజంలో సేవ చేయాలి అనే విషయాలన్నిటిని వివరించారు. ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి. సెత్రామ్, డాక్టర్. జి. వరలక్ష్మి, యం మేఘమాల, జి సురేంద్రరెడ్డి, డి. వెంకటరమణ,. కె. నరసింహారావు, కొమరయ్య, ఉప్పలయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి

**శాలిగౌరారం, విశాలభారతి:** గర్భిణీలు పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని రక్తహీనతను అధిగామించాలని శాలిగౌరారం మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 8వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య శిల్ప మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు నెల నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పుష్టికరమైన పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యాంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహర గుజలాల్ శేఖర్ బాబురమణ దంపతులు సూపర్ వైజర్లు దయామణి, మరియా, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు,క్లబ్ సభ్యులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, దామెర్ల శ్రీనివాస్,మద్ది వెంకటరెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.




# మీ సహకారానికి కృతజ్ఞతలు..

- పోలీసులను సన్మానించిన మిలాద్ కమిటీ

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు పట్టణంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన పోలీసులకు మిలాద్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్ చెరు మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో నిర్వహించిన ర్యాలీ, జల్సా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన పటాన్ చెరు పోలీస్ శాఖ డిఎస్పి రవీందర్ రెడ్డి, సిఐ ప్రవీణ్ రెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బందిని మిలాద్ కమిటీ సభ్యులు మంగళవారం సాయంత్రం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని కృతజ్ఞతా భావంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల నిర్వహణకు పోలీసులు అందించిన సహకారం మరువలేనిదని వారు అన్నారు. పటాన్ చెరు పట్టణ మైనార్టీ ముస్లింలు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎన్టీఆర్‌తో జర్నీ నాకెప్పుడూ స్పెషలే

## - దర్శకుడు కొరటాల శివ



మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహించారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కొరటాల శివ 'దేవర' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ..

'దేవర' సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఎగ్జామ్ రాసిన తర్వాత రిజల్ట్ కోసం వెయిట్ చేసేటప్పుడు ఉండే ఎగ్జయిట్‌మెంటో, నెర్వస్‌నెస్ ఏదైనా అనుకోవచ్చు.. మనసులో అలా ఉంది. ప్రతి సినిమా రిలీజ్‌కు ముందే ఉండేదే. 'దేవర' మూవీ కథ అంతా ఫిక్షనల్. ఎక్కడా నిజ ఘటనలను ఆధారంగా చేసుకోలేదు. మనిషికి మితిమీరిన ధైర్యం కూడా కరెక్ట్ కాదు. అది మూర్ఖత్వం అవుతుంది. మనకు తెలియకుండానే మనలో ఓ భయం ఉంటుంది. దాన్ని గౌరవించాలని చెప్పటమే 'దేవర' కథ. భయం లేకుండా ఉండాలనుకోవటం తప్పు. లా ఆఫ్ ల్యాండ్ అనేది ఒకటి ఉంటుంది కదా. దాన్ని అందరూ పాటించాలి. అదే భయం అంటే. ఉదాహరణకు ట్రాఫిక్ దగ్గర రెడ్ సిగ్నల్ పడగానే అందరం ఆగుతాం. ఎందుకు ఆగాలి.. వెళ్లిపోవచ్చు కదా అనుకోవచ్చు. కానీ మనలో ఆగాలనే చిన్నపాటి భయం ఉంటుందిగా. అందుకే ఆగుతాం. అలాంటి భయం మనిషికి ఎంతో అవసరం.. మంచిది కూడా. అదే నేను 'దేవర' సినిమాలో చెప్పాను. జవాబుదారీతనం కూడా ఓ భయమే. ఇలాంటి భయం ఉండటం వల్ల మనం చేసే పనిని చెక్ చేసుకుని మంచి రిజల్ట్ పొందుతాం. ఎన్టీఆర్‌గారితో జర్నీ ఎప్పుడూ నాకు స్పెషలే. ఏ విషయం అయినా ఆయనతో డిస్కస్ చేసినప్పుడు బాగున్నా, బాగోలేకపోయినా డిప్లొమెటిక్‌గా సమాధానం చెప్పరు. ఓపెన్‌గా మనసులో ఉన్న భావాన్ని చెబుతారు. 'దేవర' లైన్ చెప్పినప్పుడు ఆయన స్పందించిన తీరుతోనే నెక్స్ట్ లెవల్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. 'దేవర' సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లటానికే 6 నెలలు సమయం తీసుకున్నాం. సముద్రంపై ఎలా షూట్ చేయాలి.. అక్కడ లైటింగ్ వేరియేషన్స్ ఉంటాయి. మనం సముద్రాన్ని ఎలా క్రియేట్ చేసుకోవాలి..దాన్నెలా చేయాలనే అంశాలపై స్టడీ చేశాం. అందుకనే సమయం తీసకున్నాం. ఎందుకంటే ఇలా షూటింగ్ ఎవరూ చేయకపోవటం వల్ల మనకు సలహాలిచ్చేవాళ్లు లేరు. అందుకే సమయం పట్టింది.

* మన టెక్నీషియన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. చాలా టాలెంటెడ్. మనవాళ్లు ప్రిపరేషన్ లేకుండా వెళ్లినా ఎగ్జిక్యూట్ చేయగలరు. హాలీవుడ్ టెక్నీషియన్స్ అలా కాదు. వాళ్లు ప్రిపేర్ కాకపోతే భయపడిపోతారు. ప్రతీ సన్నివేశాన్ని రిహార్సల్స్ చేసుకుని వెళతారు. అదే లాస్ట్ మినిట్ టెన్షన్‌లోనూ పని చేయటం మన వాళ్లకు అలవాటే. అదే మన వాళ్లకు హాలీవుడ్ టెక్నీషియన్స్ తరహాలో ప్రిపరేషన్ టైమ్ ఇస్తే.. ఇంకా అద్భుతాలు చేస్తారు. 'ఆచార్య' సినిమా రిలీజ్ తర్వాత ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయితే దానికి ఒత్తిడేం పడలేదు. ఈ సినిమాకు ఇంకా బాగా ప్రిపేర్ అయ్యాను. ఆచార్య రిలీజైన 20 రోజుల్లోనే దేవర సినిమా మోషన్ పోస్టర్ పనిలో పడ్డాను. 'దేవర' సెకండ్ షెడ్యూల్ సమయంలో ఇంత పెద్ద కథను మూడు గంటల్లోపు చెప్పగలమా! అనే అందరం అనుకున్నాం. ఎందుకంటే నెరేషన్ 4 గంటలుంది. పేపర్ మీద పెట్టినప్పుడు అది 67 గంటలు వస్తుంది. సెకండ్ షెడ్యూల్ అప్పుడే మూడు గంటల్లో ఈ కథను చెప్పలేమని అర్థమైంది. రెండు పార్టులు వద్దనుకునే రివర్స్‌లో వెళ్లాం. కానీ కుదరదని తెలిసిపోయింది. దాంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించుకున్నాం. ఇదేదో బిజినెస్ కోసమో, సెన్సేషన్ కోసమో కాదు చేసింది. ఓ పార్టులో చెప్పలేని కథను రెండు భాగాలుగా చెప్పాలి.





# 'విశ్వం' నుంచి హార్ట్ టచ్చింగ్ సెకండ్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్ గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువా'కు ట్రెమండస్ రెస్పాన్స్ రావడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్ లో స్టార్ట్ అయ్యాయి. ఈ రోజు మేకర్స్ సెకండ్ సింగిల్ 'మొండి తల్లి పిల్ల నువ్వు' సాంగ్ ని రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ మదర్ ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేసే హార్ట్ టచ్చింగ్ నంబర్ గా ఈ సాంగ్ ని కంపోజ్ చేశారు. 'అడుగే తడబడితే.. ఇదిగో.. నీ వెనకే ఉంటానులే.. చిన్నారి తల్లి! కలకో భయపడకు.. ఎపుడూ.. నీ కునుకై ఉంటానులే ..చిన్నారి తల్లి! మొండి తల్లి పిల్ల నువ్వు' అంటూ శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. సాహితీ చాగంటి తన లవ్లీ వోకల్స్ తో కట్టిపడేశారు. మదర్, డాటర్ బ్యాక్ డ్రాప్ లో వచ్చే ఈ సాంగ్ కథలోని ఎమోషనల్ డెప్త్ ని తెలియజేస్తోంది. ఈ పాటలో పాపతో హీరో గోపిచంద్ కు వున్న బాండింగ్ ని రివిల్ చేయనప్పటికీ వారి మధ్య వుండే ఎమోషన్ చాలా రియాసిటీని పెంచింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది.




# ఊపిరి తర్వాత నాకు చాలా స్పెషల్ ఫిల్మ్ సత్యం సుందరం

## : ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో కార్తి

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్ లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'సత్యం సుందరం'. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 28న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ స్పెషల్ గెస్ట్ లు పాల్గొన్న ఈ వేడుకు చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో కార్తీ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఐ లవ్ యు బ్రదర్స్. మీ ప్రేమకి థాంక్ యూ. మీరు లేకపోతే నేను లేను. ఈ ఈవెంట్ కి స్పెషల్ గెస్ట్ లుగా వచ్చిన విశ్వక్, ప్రశాంత్ వర్మ, సురేష్ బాబు గారు, సునీల్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇప్పుడు తెలుగు సినిమాలంటే బాహుబలి లాంటి బిగ్ స్కేల్ సినిమాలు ఐడెంటిటీ. కానీ కొన్ని రోజుల క్రితం ఇంకో ఐడెంటిటీ కూడా ఉండేది. కే విశ్వనాథ్ గారి సినిమాలు, పెద్దవంశి గారి సినిమాలు, వసంత కోకిల లాంటి సినిమాలు హార్ట్ కి క్లోజ్ అయిన ఎన్నో సినిమాలు ఇక్కడనుంచి వచ్చాయి. అలాంటి సినిమాలు చేయడం కుదరదా అనిపించేది. అప్పుడే 96 అనే అద్భుతమైన క్లాసిక్ సినిమా తీసిన డైరెక్టర్ దగ్గర నాకోసం ఒక కథ ఉందని విన్నాను. అయితే ఆ కథ ఆయన నాకు చెప్పలేదు. కారణం అడిగితే అందులో ఫైట్లు, లేవు డాన్స్ లేవు అని చెప్పారు. హీరోయిన్ నే లేని ఖైదీ సినిమా చేయలేదా ? అని చెప్పాను.(నవ్వుతూ) స్క్రిప్ట్ తీసుకు రమ్మని చెప్పాను. ఒక స్క్రిప్ట్ లా కాకుండా నవలలా తీసుకొచ్చారు. చదివినప్పుడు చాలాసార్లు ఆనందంతో కన్నీళ్లు వచ్చాయి. కచ్చితంగా ఈ సినిమా చేస్తానని చెప్పాను. అన్నయ్య సూర్యకి ఈ స్క్రిప్ట్ ఇచ్చాను. ఆయనకి చాలా నచ్చింది. ఇలాంటి కథలు నీకే ఎలా దొరుతుతాయి? అని అన్నారు. ఇందులో ఇంకో ఇంపార్టెంట్ క్యారెక్టర్ ఉంది. అది అరవింద్ స్వామి గారు చేస్తేనే బావుంటుందని ఆయన దగ్గరికి తీసుకెళ్లాను. ఆయనకి చాలా నచ్చింది. ఇలాంటి కథ తన జీవితంలో జరిగిందని చెప్పారు. అది నాకు చాలా షాక్ అనిపించింది. అందరికీ పర్సనల్ గా కనెక్ట్ అయ్యే స్క్రిప్ట్ ఇది. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ చాలా ప్లాన్ గా షూట్ చేశారు. 27 మా బ్రదర్ తారక్ దేవర సినిమా రాబోతుంది. తారక్ కి, తారక్ కి ఫ్యాన్స్ కి ఆల్ ది వెరీ బెస్ట్. చాలా పెద్ద హిట్ కొట్టాలి. దేవర వార్ ఫైర్ లాంటి పెద్ద సినిమా. మనది సిరిమల్లె చెట్టు లాంటి బ్యూటీఫుల్ ఫిల్మ్. ఈ సినిమాని చాలా మనసుపెట్టి చేశాం. అందరూ వచ్చి సినిమాని చూడాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అందరికీ నచ్చుతుంది. అందరూ ఎంజాయ్ చేస్తారు. ఊపిరి నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఆ సినిమా తర్వాత సత్యం సుందరం చాలా స్పెషల్. మీడియా సపోర్ట్ ఈ సినిమాకి చాలా ఇంపార్టెంట్. నేను యాక్షన్ సినిమాలు చేస్తున్నాను. కానీ ఇలాంటి సినిమాలు రావడం చాలా కష్టం. 96 ఎలా అయితే హార్ట్ కి నచ్చిందో. సత్యం సుందరం కూడా మీ మనసుకి నచ్చుతుంది. తప్పకుండా అందరూ సినిమా చూడండి. అందరికీ థాంక్యూ' అన్నారు .



# తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ సీఎంకు రూ. 15 లక్షల చెక్కును అందజేత

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ తరపున వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.15 లక్షల చెక్కును సీఎం అందజేశారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారంగ్, వైస్ ప్రెసిడెంట్ వి ఎల్ శ్రీధర్, జనరల్ సెక్రెటరీ అనుపమ్, ట్రెజరర్ శేఖర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చెక్ ను అందజేశారు.

# 'జటాధర' సెకండ్ పోస్టర్


వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో మెప్పిస్తోన్న నవ దళపతి సుధీర్ బాబు కథానాయకుడిగా రూపొందుతోన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. అనౌన్స్‌మెంట్ నుంచి పాన్ ఇండియా సినీ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఈ చిత్రం 2025 శివరాత్రి విడుదలకు సన్నద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి విడుదలైన కొత్త పోస్టర్ సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచుతోంది. పౌరాణిక, ఫాంటసీ, డ్రామా అంశాల కలయికగా ఈ చిత్రం తెరకెక్కుతోందని విడుదలైన పోస్టర్ చూస్తుంటేనే అర్థమవుతుంది. అలాగే అందులో సుధీర్ బాబు సరికొత్త లుక్‌తో, శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని తెలుస్తుంది. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్ బ్యానర్‌పై జటాధర చిత్రం ఇండియన్ సినిమాల్లో ఓ బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేసేలా రూపొందుతోంది. ఈ తరహా చిత్రాల రూపకల్పనకు ఇది నాంది పలికేలా కనిపిస్తుంది. సూపర్ నేచురల్ శక్తితో అదరగొట్టే లుక్‌లో సుధీర్ బాబు కనిపిస్తున్నారు. అభిమానులు పోస్టర్‌ను చూసి సినిమాలో తన పాత్ర ఎలా ఉండబోతుందనే దానిపై ఇప్పటికే ఊహాగానాలు చేస్తున్నారు. ఈ విలక్షణమైన సినిమాను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా! అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నవ దళపతి సుధీర్ బాబు మాట్లాడుతూ "'జటాధర' ఫస్ట్ లుక్ పోస్టర్‌కు వచ్చిన ఆదరణ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత గొప్ప స్పందన రావడంతో సంతోషమేసింది. ఆ సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమాలోకి అడుగు పెట్టటం అనేది ఓ సరికొత్త ప్రపంచాన్ని నాకు పరిచయం చేసింది. నాకు ఇది ఎప్పటికీ మరచిపోలేని అనుభవం. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉండే అంశాలు ఎన్నో ఈ సినిమాలో ఉండబోతున్నాయి. వాటి గురించి తెలియజేయటానికి, ప్రేక్షకులు ఈ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఎలా ఎంజాయ్ చేస్తారో చూడాలని నేను ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను" అన్నారు.




# శ్వాగ్‌లో స్టోరీ, ఫన్ కి ఢోకా ఉండదు : డైరెక్టర్ హసిత్ గోలి



కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ హసిత్ గోలి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. ఈ సినిమా నెరేషన్ విన్న వివేక్ గారు అచ్చ తెలుగు సినిమాలా వుంది, టైటిల్ ఏమిటని అడిగారు. శ్వాగ్ అని చెప్పగానే ఆయన సర్ప్రైజ్ అయ్యారు. అలా అచ్చ తెలుగు సినిమాలా అనిపించడానికి కారణం వుంది. ఇందులో చాలా రూటెడ్ విషయాలు వుంటాయి. వంశ వృక్షం గురించి అందరికీ తెలిసే ఉంటుంది కానీ అది సినిమాల్లోకి తీసుకురావడం అరుదు. ఇందులో డిఫరెంట్ జనరేషన్స్ టచ్ చేశాం. సింగా క్యారెక్టర్ ప్రజెంట్ జనరేషన్. అలాగే 90కి సంబంధించిన క్యారెక్టర్ ఉంటుంది. దాని కంటే ముందుకు వెళితే 70కి సంబంధించిన క్యారెక్టర్ ఉంటుంది. ఇంకా ముందుకెళ్తే.. మూల పురుషుడికి సంబంధించినంత వరకు వెళ్దాం అనే ఆలోచనతో చేసిన స్క్రిప్ట్ ఇది. రాజులకు సంబంధించిన క్యారెక్టర్ గురించి చెప్తున్నప్పుడు ఇంగ్లీష్ అవసరం పడదు. అక్కడ స్వచ్ఛమైన తెలుగ ఉంటుంది. ఇందులో అచ్చ తెలుగు విషయాలే ఉన్నాయి. అలాగే రూటేడ్ కల్చర్ ఉంది. ఇది ఒక వంశానికి సంబంధించిన కథ. ప్రతి జనరేషన్ లో విష్ణు గారి క్యారెక్టర్ ఉంటుంది. సందేశం కోసం తీసిన సినిమా కాదు ఇది. మగఆడ గొడవ ఎప్పటి నుంచో ఉంది. ఎప్పటికీ ఉంటుంది. ఎప్పటికీ ఉండేది వంశం. ఈ రెండిటిని లింక్ చేసినప్పుడు చాలా ఎక్సైటింగ్ గా కనిపించింది. మాతృస్వామ్య వ్యవస్థ అనేది అక్కడక్కడ కనిపిస్తుంది. దాన్ని ఎక్స్ ప్లోర్ చేయడం ఇంట్రెస్టింగ్ అనిపించింది. సందేశం కాదు గాని.. తరతరాలుగా మగ ఆడ గొడవ అనేది ఎలా మారుతూ వచ్చింది, ఇప్పటికి దాని రిలవెన్స్ ఏంటి అనే ఆలోచనతో చేసిన కథ. చాలా మంచి కథ ఇది. విష్ణు గారు నుంచి కోరుకునే ఫన్ ఉంటుంది. ఆ ఫన్ కూడా కథలో చాలా ఆర్గానిక్ గా కుదిరింది. ఇందులో ఫన్, కథకి ఢోకా ఉండదు. ఇంటర్వెల్ బ్లాకు ఆశ్చర్యపోయేలా ఉంటుంది.



# రాశీ వన్స్ మోర్.. స్టన్నింగ్ పిక్స్ చూశారా?

ఢిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా.. యూత్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. మద్రాస్ కేఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అమ్మడు.. మనం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో హీరోయిన్ గా మారింది. ఆ సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేసింది. మధ్యలో విలన్ మూవీతో మలయాళం సినీ ఇండస్ట్రీలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది. ఇమైక్కా నొడిగల్ సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి తన సత్తా చాటింది. అలా కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ లో నటిస్తోంది అమ్మడు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది రాశీ ఖన్నా. నవంబర్ 15న విడుదల కానున్న ఆ మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది అమ్మడు. తెలుగులో చివరగా పక్కా కమర్షియల్ సినిమాతో సందడి చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కనిపించలేదు. ఇప్పుడు తెలుసు కదా మూవీ చేస్తోంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్ గా మెరవనుంది. లాంగ్ బ్యాక్ తర్వాత టాలీవుడ్ లో సందడి చేయనుంది అమ్మడు. అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మైమరపిస్తుంటోంది రాశీ ఖన్నా. క్లీవేజ్, థైస్ షోతో నెట్టింట ఎప్పటికప్పుడు హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామర్ డోస్ బాగా పెంచేసి.. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తుంటోంది. తన అందచందాలతో నెట్టింట భారీ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన గ్లామరస్ పిక్స్ తో ఆకట్టుకుంటూ.. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది రాశీ ఖన్నా. తాజాగా క్రేజీ పిక్స్ షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. నవ్వుతోనే మాయ చేసింది. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లవ్ సింబల్స్ తో కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.